కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ ఆదివారం 9 మార్చి 2025
సంపుటి: 14, సంచిక: 336 పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam




## అనుభవించు రాజా!

పోసానికి వరుస షాక్‌లు 2



## మహిళా లోకానికి కేసీఆర్ శుభాకాంక్షలు

2




### పొదుపు సంఘాల సభ్యుల

# వయో పరిమితి పెంపు

**15 నుంచి 65 ఏళ్ల వరకు మహిళలకు అవకాశం**

**ఇందిరాశక్తి సభలో సీఎం రేవంత్ ప్రకటన**

**హైదరాబాద్ మార్చి 8(నిఘా న్యూస్):** ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు సీఎం రేవంత్‌రెడ్డి గుడ్‌న్యూస్ చెప్పారు. స్వయం సహాయక సంఘాల సభ్యుల వయోపరిమితిని పెంచుతున్నట్లు ప్రకటించారు. 1 5ఏళ్ల నుంచి 65 యేళ్లలోపు మహిళలందరూ స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా చేరాలన్నారు. తెలంగాణ మహిళల అర్థికాభివృద్దే రాష్ట్ర ఆర్థికాభివృద్ధి ఇప్పటికే మహిళా సంఘాల్లో 65లక్షల మంది సభులున్నారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తే వన్ ట్రిలియన్ డాలర్ ఎకానమీ చాలా ఈజీ అన్నారు. మహిళల ఉన్నతికి రాష్ట్రప్రభుత్వం అనేక విధాలుగా కృషి చేస్తుందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. ప్రతి జిల్లా కేంద్రానికి ఇందిరా మహిళశక్తి భవనాన్ని మంజూరు చేశామన్నారు. 1000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసేలా సోలార్ ప్లాంట్లను మహిళలకు అప్పగించా మన్నారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో మహిళా సంఘాలు ఏర్పాటు చేసిన స్టాళ్లను సీఎం రేవంత్ రెడ్డి ..మిగతా 2లో



## మహిళలు వంటింటి కుందేళ్లు కావద్దు

2

**చాకలి ఐలమ్మ వర్సిటీలో పలు పనులకు శంకుస్థాపన**

**ఆడపిల్లలకు ప్రోత్సాహం ఉంటుదన్న సీఎం రేవంత్**

### గోడ మీది పిల్లులా..

# బీఆర్ఎస్.. బీజేపీ

**అఖిలపక్షానికి హాజరైతే స్పష్టమైన విధానం ప్రకటించాలని డుమ్మా**

- టైం పాస్ మీటింగ్ అని ప్రకటించిన బీఆర్ఎస్
- ఉన్నఫలంగా సమావేశం అంటే ఎలా హాజరు: బీజేపీ
- రెండు పార్టీల తీరును ఎండగట్టేందుకు మరో అవకాశం: కాంగ్రెస్
- రెండు పార్టీలది ఒకటే వైఖరి అని తేలి పోయింది
- కావాలనే హాజరు కాలేదంటున్న కాంగ్రెస్
- పదేళ్లలో 10 లక్షల కోట్లతో తెలంగాణ అభివృద్ధి: కిషన్ రెడ్డి





**హైదరాబాద్ మార్చి 8(నిఘా న్యూస్):** కేంద్రం నుంచి రావాల్సిన నిధులు రాబట్టేందుకు, పార్లమెంటులో వివిధ అంశాలపై ఉమ్మడిగా పోరాడేందుకు ఉద్దేశించిన రాష్ట్ర ప్రభుత్వం ప్రజాభవన్‌లో ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశానికి బీజేపీ, బీఆర్ఎస్ ఎంపీలు దూరంగా ఉండడం రాజకీయ దుమారం రేపుతోంది. ఈ రెండుపార్టీలను ఇరుకున పెట్టేలా సీఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రయత్నం ఫలించింది. అలాగే ఈ రెండు పార్టీలు ఒక్కటే అని ప్రచారం చేసుకునే అవకాశం వచ్చింది. ఈ రెండు పార్టీల మధ్య లోపాయకారి అవగాహన ఉందని మొన్నటి ఎమ్మెల్సీ ఎన్నికల్లో బయటపడిందని ఇప్పటికే కాంగ్రెస్ ఆరోపిస్తోంది. ఇప్పుడు అఖిలపక్షానికి ఎఐఎం హాజరుకాగా, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు దూరంగా ఉన్నాయి. ముఖ్యంగా మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన, ఆర్ఆర్ఆర్‌కు నిధులు, ఫ్యూచర్ సిటీకి కేంద్రం నుంచి నిధులు రాబట్టేందుకు పార్లమెంటులో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించేందుకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షతన శనివారం ప్రజాభవన్‌లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి రావాలని కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌కి ..మిగతా 2లో



### గుజరాత్‌లో కాంగ్రెస్‌తో

## బీజేపీ ములాఖత్

**సగం మంది కాంగ్రెస్ వారు బీజేపీతో కలిసి పని చేస్తున్నారు**

**రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు** 2

### ఆడవాళ్ల జోలికి వస్తే...

# అదే చివరి చూపు

**వారి రక్షణకు ప్రత్యేకంగా యాప్ తీసుకొచ్చాం**

**మహిళల భద్రతలో రాజీలేదన్న సీఎం చంద్రబాబు**



**ఒంగోలు మార్చి8 (నిఘా న్యూస్):** ఆడబిడ్డల జోలికొస్తే ఖబడ్దార్.. అదే మీకు చివరి రోజు అవుతుందని అంటూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు.. ఆడబిడ్డల భద్రత కోసం ప్రత్యేకంగా యాప్ తీసుకువచ్చాం జాగ్రత్త అని హెచ్చరించారు. ప్రకాశం జిల్లా మార్కాపురంలో మహిళలతో ముఖాముఖిలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. నా కుటుంబంతో పాటు వ్యాపారంలో భువనేశ్వరి పాత్ర కీలకం. హెరిటేజ్ సంస్థని భువనేశ్వరి ..మిగతా 2లో



# వరంగల్‌కు రింగ్ రోడ్డు

**ఒప్పుకున్న కేంద్రమంత్రి, ప్రకటించిన మంత్రి కోమటిరెడ్డి**

**రైల్వే పెండింగ్ ప్రాజెక్టులకు నిధులు ఇవ్వండి**

**కాజీపేట కేంద్రంగా రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలి**

**రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌కు మంత్రులు వినతి** 2



2

### రంగన్న శవానికి

## రీ పోస్ట్‌మార్టమ్

**డైవర్షన్ రాజకీయాలు చేస్తున్న బాబు**

**మండిపడ్డ వైకాపా నేత పేర్ని నాని**

### విపక్షాలు కోరుకుంటే...

## మరోసారి అఖిలపక్షం

**రాష్ట్ర ప్రయోజనాల కోసం అంతా ఏకం కావాలి**

**అఖిలపక్ష భేటీలో డిప్యూటీ సీఎం భట్టి పిలుపు**




2



2

### సమస్యలపై చర్చిద్దాం..

# ఢిల్లీకి రండి

**అక్కడ అఖిలపక్షం పెడితే తేలుస్తాం**

**ఓల్డ్ సిటీకి చెదలు పట్టిస్తున్న ఓవైసీ**

**రేవంత్ ఢిల్లీలో లేరు, స్టేట్‌లో ఉంటారో లేరో తెలియదు**

**స్టాలిన్ ఆయన కొడుకుని ముందు పిల్లలను కనమనండి**

**కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎంపీ రఘునందన్ సవాల్**

### మూడేళ్లలో

## రాజధాని పనులు పూర్తి

**12వ తేదీ నుంచి రాజధాని పనులు ప్రారంభం**

**పురపాలక శాఖ మంత్రి నారాయణ వెల్లడి**



**కాకినాడ మార్చి 8(నిఘా న్యూస్):** రాజధాని నిర్మాణ పనులకు పిలిచిన టెండర్లను తెరిచినట్టు పురపాలకశాఖ మంత్రి పి.నారాయణ వెల్లడించారు. సీఆర్డీఏతో పాటు అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పిలిచిన టెండర్లు ఓపెన్ చేశామని చెప్పారు. ఈ నెల 12 నుంచి రాజధానిలో నిర్మాణ పనులు ప్రారంభం కాబోతున్నాయని తెలిపారు. ఇప్పటి వరకూ రూ.40 వేల కోట్ల విలువైన నిర్మాణ పనులకు సంబంధించిన టెండర్లను తెరిచినట్టు మంత్రి నారాయణ ..మిగతా 2లో

# సమస్యలపై చర్చిద్దాం.. ఢిల్లీకి రండి

**అక్కడ అఖిలపక్షం పెడితే తేలుస్తాం**

**ఓల్డ్ సిటీకి చెదలు పట్టిస్తున్న ఓవైసీ**

**రేవంత్ ఢిల్లీలో లేరు, స్టేట్ లో ఉంటారో లేరో తెలియదు**

**స్టాలిన్ ఆయన కొడుకుని ముందు పిల్లలను కనమనండి**

**కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎంపి రఘునందన్ సవాల్**

**హైదరాబాద్ మార్చి 8(నిఘా న్యూస్):** ఎంపీల మీటింగ్ కి బీజేపీ ఒక్కటే కాదు ఏ పార్టీ హాజరు కాలేదని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. రాష్ట్ర ప్రజల హక్కుల కోసం, వాట కోసం కొట్లాడేది బీజేపీ తప్ప ఎవరు లేరన్నారు. మమ అనిపించుకునేందుకే సమావేశం నిర్వహించారని చెప్పారు. ఢిల్లీ వేదికగా చర్చ చేద్దాం. 28 అంశాల్లో ఏవేవి పెండింగ్ లో ఉన్నాయో చర్చ చేద్దాం. ఢిల్లీలో పెట్టండి మీటింగ్ అని రఘునందన్ సవాల్ విసిరారు. అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని రండి ఢల్లీకి చర్చ చేద్దాం, రేపు పార్లమెంట్ సమావేశాలు ఉన్నాయి చర్చా చేద్దామన్నారు. ఇచ్చిన హామీలపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని చెప్పారు. కేంద్రం ఏం ఇచ్చిందని చెప్పడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు. రేవంత్ రెడ్డి తప్పుడు ప్రచారం వల్లే ఎమ్మెల్సీ ఓడిందని విమర్శించారు.. ఓడినా గెలిచిన ఈ ప్రభుత్వం కి వచ్చిన నష్టం ఏమి లేదని అన్నావు. మేము కష్టపడ్డాం కాబట్టి ఎమ్మెల్సీలో రెండు స్థానాల్లో గెలిచాం. ఆడలేక బీజేపీ- బీఆర్ఎస్ ఒక్కటే అని ప్రచారం చేస్తున్నారు. రెండు చోట్ల పెట్టేందుకు కాంగ్రెస్ కు అభ్యర్థులే దొరకలేదు. ఒవైసీకి దమ్ముంటే 16 పార్లమెంట్ నియోజక వర్గాల అభివృద్ధితో పోటీ పడాలి. ఒవైసీ వల్లే ఓల్డ్ సిటీలో చెదలు పట్టింది. ఒవైసీ కి దమ్ముంటే తన పార్లమెంట్ అభివృద్ధిపై చర్చకు రావాలి. స్టాలిన్ అరుస్తున్నారు కాబట్టి రేవంత్ రెడ్డి అరుస్తున్నారు. వచ్చే ఏడాది ఎన్నికలు ఉన్నాయి కాబట్టి స్టాలిన్ అరిస్తే ఓ లెక్కుంది. రేవంత్ రెడ్డి ఎందుకు అరుస్తున్నారు. 1977 సేన్సెస్ తీసుకొని డీలిమిటిషన్ చేయాలని చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. రేవంత్ రెడ్డి ఢల్లీలో లేరు, స్టేట్ లో ఉంటారో లేరో తేల్చుకోవాలి. ఎప్పుడు రేవంత్ పదవి పోతుందో తెలియదు. స్టాలిన్ ను , అయన కొడుకుని కనమనండి పిల్లల్ని ముందు అని బీజేపీ ఎంపీ రఘునందన్‌రావు వ్యాఖ్యానించారు.

## మహిళా లోకానికి కేసీఆర్ శుభాకాంక్షలు

**హైదరాబాద్ మార్చి 8(నిఘా న్యూస్):** కుటుంబ వ్యవస్థను ముందుకు నడిపించడంలో మహిళల పాత్ర ఎంతోకీలకమని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర మహిళలకు తెలిపారు. ఈ సందర్భంగా స్త్రీశక్తి ని కొనియాడారు. దేశ సంపదను సృష్టించడంలో పౌరులుగా వారి పాత్ర గొప్పదన్నారు. ఎన్నో కష్టాలను అధిగమిస్తూ పురుషుడితో సమానంగా నేటి సమాజంలో స్త్రీ పోశిస్తున్న పాత్ర అమోఘమని తెలిపారు. అవకాశాలిస్తే అబల సబలగా నిరూపించుకుంటుందన్నారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్ర మహిళాభ్యున్నతి కోసం అమలు చేసిన పలు కార్యక్రమాలు వారి సాధికారతకు దోహదం చేశాయని కేసీఆర్ గుర్తుచేశారు. మహిళల ఆరోగ్యం, సంరక్షణ, సంక్షేమం తో పాటు పలు కీలక అభివృద్ధి పథకాలల్లో మహిళకే ప్రాధాన్యతనిచ్చామన్నారు. వారి కేంద్రంగానే పథకాలను అమలు చేశామని కేసీఆర్ తెలిపారు. తెలంగాణ ప్రగతిలో మహిళలను నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం భాగస్వామ్యం చేసిందన్నారు. అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ మహిళాసాధికారతకు ప్రాధాన్యతనివ్వాలన్నారు. వారిని మరింత శక్తివంతంగా తీర్చిదిద్దడం ద్వారానే తెలంగాణ అభివృద్ధి మరింత ముందుకు సాగుతుందని చెప్పారు.

## విపక్షాలు కోరుకుంటే... మరోసారి అఖిలపక్షం

**రాష్ట్ర ప్రయోజనాల కోసం అంతా ఏకం కావాలి**

**అఖిలపక్ష భేటీలో డిప్యూటి సీఎం భట్టి పిలుపు**



**హైదరాబాద్ మార్చి 8(నిఘా న్యూస్):** రాష్ట్ర ప్రయోజనాల కోసం అందరం ఏకం కావాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కపిలుపునిచ్చారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రాజెక్టులు రాబట్టడం కోసం ఎంపీలతో ప్రజాభవన్‌లో సమావేశం నిర్వహించారు. పార్లమెంట్‌లో ఏయే అంశాలు లేవనెత్తాలనే విషయాలపై చర్చించి విపులంగా బుక్‌లెట్ తయారు చేసినట్టు భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్రానికి రావాల్సిన నిధుల విషయంలో పదేళ్లు భారాస నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, ఏడాదిగా తాము తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్టు చెప్పారు.అయినప్పటికీ మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన సహా అనేక ప్రాజెక్టులకు కేంద్రం సహకారం అందట్లేదన్నారు. రాష్ట్రానికి లబ్ది చేకూరేలా అవసరమైతే పార్లమెంట్ సమావేశాల్లో అజడెయిన్‌మెంట్ మోషన్ ఇచ్చే అవకాశాలను ఎంపీలకు వివరించామని చెప్పారు. సమావేశానికి రాని ఎంపీలకు బుక్‌లెట్ అందిస్తామన్న భట్టి విక్రమార్క అవసరమైతే మరోసారి భేటీ నిర్వహించేందుకైనా సిద్ధమేనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎంపిలతో పటు, ఎఐఎం ఎంపి అసదుద్దీన్ కూడా పాల్గొన్నారు.

## పొదుపు సంఘాల సభ్యుల వయో పరిమితి పెంపు

మొదటి పేజీ తరువాయి...

సందర్శించారు. మహిళా సంఘాల ఉత్పత్తుల స్టాళ్లను సంద ర్శించి సభ్యులతో ముచ్చటించారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ నిర్వాహకులను వ్యాపారం ఎలా సాగుతుందంటూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోజుకు15 వేల వరకు వ్యాపారం జరుగుతుందని ఆర్థికంగా నిల తొక్కుకోగలుగు తున్నామని సీఎంకు చెప్పారు. ఈ సందర్భంగా లడ్డూ టేస్ట్ చూశారు రేవంత్. అనంతరం బహిరంగ సభలో మాట్లాడిన రేవంత్ మహిళల ఉన్నతికి రాష్ట్రప్రభుత్వం అనేక విధాలుగా కృషి చేస్తుందన్నారు రేవంత్ రెడ్డి. సభలో పాల్గొన్న సీతక్క మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి దేశానికి ఘనకీర్తి అన్నారు. రాష్ట్రంలోని కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేస్తామన్నారు. 600 ఆర్టీసీ బస్సులకు మహిళలను ఓనర్లు చేశామన్నారు. మహాలక్ష్మీ పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా 115 కోట్ల మంది మహిళలు ప్రయాణించారన్నారు. 31 జిల్లాల్లో మహిళా పెట్రోల్ బంక్ లకోసం ఒప్పందం జరిగిందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మహిళా సంఘాల సభ్యులకు ప్రమాదబీమా, రుణ బీమా కల్పించామన్నారు. పది లక్షల ప్రమాద బీమా , రెండు లక్షల వరకు లోన్ బీమా ఇస్తున్నట్లు మంత్రి సీతక్క చెప్పారు. మహిళలకోసం పాటుపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మహిళలు దీవించాలని కోరారు. మహిళల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపడుతుంటే, కొంతమంది ఓర్వ లేకపోతున్నారని మంత్రి సీతక్క విమర్శించారు.

# గోడ మీది పిల్లులా బీఆర్ఎస్.. బీజేపీ

మొదటి పేజీ తరువాయి...




భట్టి విక్రమార్క స్వయంగా ఫోన్ చేసి ఆహ్వానించారు. బీఆర్ఎస్ రాజ్యసభ్య సభ్యులకు కూడా ఆహ్వానం పంపారు. వీరితోపాటు ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్‌ను సైతం ఆహ్వానించారు. ఉదయం ఈ మేరకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఒక నోట్ విడుదల చేశారు. తాము సమావేశానికి రాలేమని, మహిళా దినోత్సవం కార్యక్రమాల్లో బిజీగా ఉన్నామని పేర్కొన్నారు. ముందుగా చెబితే ప్లాన్ చేసుకునే వారమని అన్నారు. బీజేపీ తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు. పదేండ్లలో పది లక్షల కోట్ల రూపాయలను తెలంగాణ అభివృద్ధి కోసం ఖర్చు చేసిందని తెలిపారు. తెలంగాణ అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తామని ప్రకటించారు. మరో వైపు బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యులు కూడా ఈ సమావేశానికి దూరంగా ఉన్నారు. ప్రస్తుతం కేఆర్ సురేశ్ రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, పార్థసారథి రెడ్డి, దామోదర్ రావు బీఆర్ఎస్ తరపున రాజ్యసభ సభ్యులుగా కొనసాగుతున్నారు. వీళ్లు నలుగురు కూడా సమావేశానికి హాజరు కాలేదు. పార్టీ అధినేత కేసీఆర్ నిర్ణయం మేరకే సమావేశానికి దూరంగా ఉన్నట్టు చెబుతున్నారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ నుంచి గెలుపొందిన లోక్ సభ సభ్యులు, రాజ్యసభ ఎంపీలు సమావేశానికి హాజరయ్యారు. వీరితో పాటు ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ వచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని, కేంద్ర మంత్రులను పలుమార్లు కలిసి విజ్ఞాపన పత్రాలు సమర్పించారు. ముఖ్యంగా మూసీ నది ప్రక్షాళన, మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్డు, ఫ్యూచర్ సిటీతో పాలు ఐటీఐఆర్, ఐఐఎం, బయ్యారం ఉక్కు పరిశ్రమ తదితర అంశాలను ప్రస్తావించారు. వినతి పత్రాలు తీసుకుంటున్న కేంద్ర ప్రభుత్వం నిధుల మంజూరు విషయాన్ని అటకెక్కించింది. దీంతో కేంద్ర మంత్రులు ఇద్దరున్నా నిధులు తేవడం లేదంటూ సీఎం రేవంత్ రెడ్డి విమర్శలు చేశారు. మెట్రో విస్తరణకు, మూసీ ప్రక్షాళను కిషన్ రెడ్డే అడ్డుపడుతున్నారంటూ ఫైర్ అయ్యారు. మూసీ ప్రక్షాళన చేస్తే మొదటి తట్ట తానే మోస్తానని, తాను అడ్డుపడటం లేదని కిషన్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. ఆర్ఆర్ఆర్ అల్కైన్ మెంట్ మార్చుకుంటే బాగుండేదనే అభిప్రాయం వ్యక్తం కూడా చేశారు. మెట్రోకు తాను అడ్డుకాదని క్లారిటీ ఇచ్చారు. సమావేశానికి హాజరైతే ఇటు బీజేపీ, అటు బీఆర్ఎస్ తమ పార్టీ స్టాండ్‌ను కచ్చితంగా చెప్పాల్సి ఉంటుంది. అందుకే ఈ రెండు పార్టీల నేతలు హాజరు కాలేదని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. అయితేది కాంగ్రెస్ విమర్శలకు పదను పెట్టేలా ఉంటుందని కూడా అంటున్నారు.



## ఆడవాళ్ల జోలికి వస్తే... అదే చివరి చూపు

మొదటి పేజీ తరువాయి...

డెవలప్ చేశారని ప్రశంసలు కురిపించారు.. ఇక, నా తల్లి పడిన ఇబ్బందులు మహిళలు పడకూడదనే దీపం పథకం ద్వారా గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేశానని గుర్తుచేసుకున్నారు.. గంజాయి, డ్రగ్స్ తాగి ఆడబిడ్డల జోలికి వస్తే వదిలిపెట్టం. మహిళలను నెక్స్ట్ లెవెల్ కి తీసుకెళ్తా. గత ఐదేళ్లు మహిళలు స్వేచ్ఛగా మాట్లాడిన పరిస్థితి లేదు. మహిళలను బలవంతంగా మీటింగ్ కి తీసుకువచ్చి బయటకు వెళ్ళకుండా చేసేవాళ్లు అని విమర్శించారు. అయితే, మహిళలు ఇంటి నుండి పని చేసేందుకు గ్రామాల్లో వర్క్ స్టేషన్లు పెడతాం కంపెనీలు తీసుకువచ్చే బాధ్యత నాది. పని చేసే విధానం మీదని సీఎం చంద్రబాబు అన్నారు. చైనా, జపాన్‌లో జనం సంఖ్య తగ్గిపోతుంది. సంపాదించింది అనుభవించడానికి కూడా వారసులు లేకుండా పోతున్నారన్న ఆయన. మహిళలు ఆదాయం ఆర్జించాలనే ఉద్దేశంతో డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేశాం. ఎన్నో సవాళ్లను ఎదుర్కొని డ్వాక్రా సంఘాలు నిలబడ్డారు. మేజర్ పంచాయతీల్లోనూ అరకు కాఫీ సెంటర్లు ఏర్పాటు చేయాలి. ప్రపంచాన్ని మెప్పించే శక్తి మహిళలకు ఉంది. అరకు కాఫీకి పాతికేళ్ల క్రితమే బ్రాండ్ ఇమేజ్ తీసుకొచ్చాను. ప్రతి గ్రామంలో వీటి ఔట్‌లెట్స్ ఏర్పాటు కావాలి. అరకు కాఫీ మరో స్టార్ బక్స్ లాంటి ప్రత్యేక కాఫీ షాప్ లాగా కావాలన్నారు. హైదరాబాద్‌లో మహిళా పారిశ్రామికవేత్తల కోసం గతంలో 35 ఎకరాలు కేటాయించాను. మహిళలు చేసిన ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించే బాధ్యత నాది అని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.

## వరంగల్‌కు రింగ్ రోడ్డు

**ఒప్పుకున్న కేంద్రమంత్రి, ప్రకటించిన మంత్రి కోమటిరెడ్డి**

**రైల్వే పెండింగ్ ప్రాజెక్టులకు నిధులు ఇవ్వండి**

**రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌కు మంత్రులు వినతి**

**హైదరాబాద్ మార్చి 8(నిఘా న్యూస్):** రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టులకు నిధులు ఇవ్వాలని కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్‌కు రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క, కొండా సురేఖ, వరంగల్ ఎంపీ కడియం కావ్య విజ్ఞప్తి చేశారు. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని కోరారు. కాజీపేట కేంద్రంగా డివిజన్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. మహబూబ్ నగర్ జిల్లా దివిటిపల్లిలో జరిగే కార్యక్రమానికి హాజరవుతున్న ఆయనను శనివారం శంషాబాద్ విమానాశ్రయంలో రాష్ట్ర మంత్రులు కలిశారు. దాదాపు అరగంట సేపు రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టులపై చర్చించారు. మంత్రుల విజ్ఞప్తిపై అశ్విన్ వైష్ణవ్ సానుకూలంగా స్పందించారు. అనంతరం మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఎంపీ కడియం కావ్య విజ్ఞప్తి మేరకు వరంగల్ కు రింగ్ రోడ్డు ఇస్తామని మంత్రి ఒప్పుకున్నారని చెప్పారు. కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలని కోరినట్టు చెప్పారు. వికారాబాద్ రైల్వేలైన్ పెండింగ్‌లో ఉందని, డోర్నకల్-భద్రాచలం రైల్వే లైన్ పెండింగ్ లో ఉందని చెప్పారు. నస్కల్-హసన్ పర్తి-చింతలపల్లి లైన్ గురించి అడిగామన్నారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం వరంగల్ ను అభివృద్ధి చేస్తామని మాటలతో కోటలు కట్టింది తప్ప పని చేయలేదన్నారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా పెండింగ్లో ఉన్న రైల్వే కోచ్ ఫ్యాక్టరీ రైల్వే డివిజన్ సహా తదితర అంశాలపై విజ్ఞప్తి చేశామని చెప్పారు. బీజేపీ తరఫున కేంద్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి పెట్టాలని కోరారు. వరంగల్ లో ఎయిర్ పోర్టు అందుబాటులోకి వస్తే అన్ని రంగాల్లో అభివృద్ధి జరుగుతుందని చెప్పారు. ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని చెప్పారు. రైల్వే డివిజన్ గా మార్చాలన్న అంశాన్నీ ప్రస్తావించామని ఆమె చెప్పారు. కాకతీయ టెక్స్టైల్ పార్కుకు కావలసిన విధంగా రైలు మార్గాలను ఏర్పాటు చేయాలని రైల్వే అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారని చెప్పారు. వరంగల్ ఎయిర్పోర్ట్, టెక్స్టైల్ ఇండస్ట్రీ మధ్య కావలసిన రైల్వే లైన్ పై పార్లమెంటు సమావేశాల్లో చర్చించనున్నట్టు కావ్య చెప్పారు.

## అనుభవించు రాజా!

**విజయవాడ మార్చి 8(నిఘా న్యూస్):** సినీ నటుడు పోసాని కృష్ణ మురళికి మరో షాక్ తగిలినట్టు అయ్యింది. పోసానికి ఈ నెల 20వ తేదీ వరకు విజయవాడలోని సీఎంఎం కోర్టు రిమాండ్ విధించింది. శనివారం సీఎంఎం కోర్టులో పోసానిని పోలీసులు హాజరు పరిచారు. అయితే, తనపై అక్రమంగా కేసులు పెట్టారని న్యాయాధికారికి చెప్పారు పోసాని, ఒకే విధమైన కేసులతో అన్ని ప్రాంతాలు తిప్పుతున్నారన్న ఆవేదన వ్యక్తం చేశారు. నేను అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్నాను అని న్యాయమూర్తి ఎదుట గోడు వెల్ల బోసుకున్నారు. నాకు గుండె జబ్బు, పక్షవాతం వంటి రుగ్మతలు ఉన్నాయన్నారు. తన ఆరోగ్య పరిస్థితిపై న్యాయమూర్తికి వివరించిన పోసాని, కోర్టు హాల్లో గతంలో తనకు జరిగిన ఆపరేషన్ గురించి కూడా న్యాయమూర్తికి చూపించారు. పోసాని చెప్తున్న ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా విన్నారు న్యాయమూర్తి.అయితే, పీటీ వారెంట్‌పై కర్నూలు జిల్లా జైలు నుంచి వియవాడలోని భవానీపురం పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చిన పోలీసులు.వైద్య పరీక్షల తర్వాత విజయవాడ సీఎంఎం కోర్టులో హాజరుపర్చారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మంత్రి నారా లోకేష్,వారి కుటుంబ సభ్యులు దూషించడం, సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టారంటూ జనసేన పార్టీకి చెందిన శంకర్ ఫర్యాదు చేయడంతో భవానీపురం పోలీసులు కేసు నమోదు చేశారు.. ఈ కేసులో భాగంగానే పీటీ వారెంట్‌పై కర్నూలు జిల్లా నుంచి విజయవాడకు తీసుకొచ్చారు.. అయితే, పోసాని కృష్ణ మురళికి ఈ నెల 20వ తేదీ వరకు సీఎంఎం కోర్టు రిమాండ్ విధించింది.

## మూడేళ్లలో రాజధాని పనులు పూర్తి

మొదటి పేజీ తరువాయి...

వెల్లడించారు. రెండు మూడు రోజుల్లో కాంట్రాక్టు సంస్థలకు లెటర్ ఆఫ్ అగ్రిమెంట్ కూడా జారీ చేయనున్నట్టు స్పష్టం చేశారు. ఇప్పటి వరకూ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కారణంగా పనులు చేపట్టలేకపోయినట్టు మంత్రి వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళల అభివృద్ధికి అన్ని రకాలుగా కృషి చేస్తుందని మంత్రి నారాయణ తెలిపారు. కాకినాడలో మహిళా దినోత్సవ వేడుకల్లో మంత్రి నారాయణ పాల్గొన్నారు. మహిళలను ఆర్థికంగా పైకి తీసుకురావాలనే పట్టుదలతో సీఎం చంద్రబాబు ఉన్నారని అన్నారు. ఎన్నికల హామీల్లో మహిళల కోసం చాలా పథకాలు పొందుపరిచామని చెప్పారు. గత జగన్ ప్రభుత్వం ఖజానా ఖాళీ చేసి వెళ్లిపోయిందని విమర్శలు చేశారు. మున్సిపాలిటీల్లో బ్లీచింగ్‌కు కూడా డబ్బులు లేకుండా చేశారని ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కొక్క హామీని అమలు చేస్తూ వస్తున్నామని అన్నారు. ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లను పంపిణీ చేస్తున్నామని గుర్తుచేశారు. మహిళలకు త్వరలోనే ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం ప్రారంభిస్తామని చెప్పారు. తల్లికి వందనం ద్వారా ప్రతి విద్యార్థికి రూ.15వేల చొప్పున తల్లుల ఖాతాల్లో మే లోగా జమ చేస్తామని మంత్రి నారాయణ అన్నారు.

## గుజరాత్‌లో కాంగ్రెస్‌తో బీజేపీ ములాఖత్

**గాంధీనగర్ మార్చి 8(నిఘా న్యూస్):** గుజరాత్ లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు చేశారు. సగం మంది కాంగ్రెస్ నేతలు బీజేపీతో చేతులు కలిపారంటూ సొంత పార్టీ నేతలపై విరుచుకుపడ్డారు రాహుల్ గాంధీ. కాంగ్రెస్ నేతలు బీజేపీకి బీ టీంగా పని చేస్తున్నారని ఫైర్ అయ్యారు రాహుల్ గాంధీ. బీజేపీకి బీ టీంగా పనిచేస్తున్న వాళ్ళను బయటకు పంపుతామని, కాంగ్రెస్ లో నేతలకు కొదవలేదన్న రాహుల్. కాంగ్రెస్ నేతలు పెద్దపులి లాంటివారని, కానీ ఎవరో వాళ్ళను గొలుసులతోబంధించారని అన్నారు. తెలంగాణాలో కాంగ్రెస్ కు 22 శాతం ఓట్లు పెరిగాయని, గుజరాత్ లో విపక్షానికి 40శాతం ఓటు బ్యాంక్ ఉందని అన్నారు. గుజరాత్ లో 30 ఏళ్లుగా అధికారానికి దూరం అవ్వటానికి కార్యకర్తల దగ్గర నుంచి నాయకుల వరకు అందరి వైఫల్యమే కారణమని అన్నారు రాహుల్ గాంధీ. గుజరాత్ లో కాంగ్రెస్ అంచనాలు అందుకోలేక పోతోందని, కాంగ్రెస్ పార్టీ సభ్యుడిగా భయంతో కానీ, సిగ్గుతో కానీ ఈ మాటలు అనడంలేదని రాహుల్ గాంధీ అన్నారు .

## మహిళలు వంటింటి కుందేళ్లు కావద్దు

**చాకలి ఐలమ్మ వర్సిటీలో పలు పనులకు శంకుస్థాపన**

**ఆడపిల్లలకు ప్రోత్సాహం ఉంటుదన్న సీఎం రేవంత్**

**హైదరాబాద్ మార్చి 8(నిఘా న్యూస్):** మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్న రాజీవ్‌గాంధీ కలల్ని, మహిళా వర్సిటీ విద్యార్థులు నిజం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కోఠిలోని వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయంలో రూ.550 కోట్ల విలువైన నూతన భవన నిర్మాణాలు, చారిత్రక కట్టడాల పునరుద్ధరణ పనులకు సీఎం, శంకుస్థాపనలు చేశారు. ఎన్నికల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే సందర్భం వస్తుందని, అందులో మీ ప్రాతినిధ్యం ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు సీఎం పేర్కొన్నారు. మహిళలకు అవకాశం ఇస్తే తమ చిత్తశుద్ధిని నిరూపించుకుని ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. ఈ యూనివర్సిటీలో చదువుకోవడం ఇక్కడి విద్యార్థుల అదృష్టమని, మీ అన్నగా ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం పథకాన్ని అమలు చేస్తున్నానన్న సీఎం రేవంత్ రెడ్డి. స్వయం సహాయక సంఘాలను ప్రోత్సహించి వారికి పాఠశాలల నిర్వహణ బాధ్యత అప్పగించామని వివరించారు. ఆడబిడ్డలు వంటింటి కుందేళ్లు కాదని, వారు వ్యాపార వేత్తలుగా రాణిస్తారన్న భావనతో ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు. అదానీ, అంబానీలతో మహిళలు పోటీపడేలా కార్యాచరణ తీసుకుంటున్నామని తెలిపారు. అంతకుముందు విశ్వవిద్యాలయంలో దర్బార్ హాల్‌ను సీఎం సందర్శించారు. హైదరాబాద్ కోఠి ఉమెన్స్ కాలేజీకి వందేళ్ల చరిత్ర ఉందన్నారు. ఈ వర్శిటీకి చాకలి ఐలమ్మ పేరు పెట్టడం గొప్ప కీర్తి అని



అన్నారు. చాకలి ఐలమ్మ మహిళా వర్శిటీలో పలు నూతన భవనాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. వర్శిటీ అభివృద్ధి పనులకు రూ. 500 కోట్లు కేటాయిస్తున్నామని చెప్పారు. ఈ యూనివర్శిటీ అంతర్జాతీయ యూనివర్శిటీలతో పోటీ పడాలన్నారు. మహిళలకు వీటన్నింటితో పాటు చదువు చాలా ముఖ్యమని బాగా చదువుకొని యూనివర్సిటీకి పేరు తీసుకురావాలని కోరారు. మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీలు అసదుద్దీన్ ఒవైసీ, అనిల్ కుమార్ యాదవ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇతర ఉన్నతాధికారులు కార్యక్రమానికి హాజరయ్యారు.

# రంగన్న శవానికి రీ పోస్ట్‌మార్టమ్

**డైవర్షన్ రాజకీయాలు చేస్తున్న బాబు**

**మండిపడ్డ వైకాపా నేత పేర్ని నాని**

**మచిలీపట్నం మార్చి 8(నిఘా న్యూస్):** ఎన్నికల హామీలను డైవర్షన్ చేయటానికి తప్పుడు వార్తలు, తప్పుడు విచారణలు చేయిస్తున్నారని అంటూ ఏపీ సీఎం చంద్రబాబుపై మాజీ మంత్రి, వైసీపీ నేత పేర్ని నాని మరోసారి మండిపడ్డారు. రాష్ట్రంలో తాజా పరిస్థితులపై స్పందిస్తూ సుగాలి ప్రీతి హత్య కేసు గురించి తీవ్రంగా పరిగణించరు. కానీ, రంగయ్య మృతిపై మాత్రం తీవ్రంగా స్పందిస్తారంట. జగన్ డ్రైవర్ నారాయణ యాదవ్ ఆ కేసులో సాక్షి అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కేబినెట్ లో ప్రజలకు చేయాల్సిన మేలు గురించి చర్చించలేదు. కానీ, ఇతర అంశాలపై చర్చించారంటూ ఎద్దేవా చేశారు. ఎన్నికలలో ఓట్ల కోసం ప్రజలను మోసం చేస్తారు. అధికారంలోకి వచ్చాక తన తప్పుడు హామీల నుండి బయట పడటానికి డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారు. హామీలకు పంగనామాలు పెట్టారు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అవినాష్ కు సంబంధం లేకపోయినా కేసులో ఇరికించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు పేర్ని నాని. న్యాయవ్యవస్థను కూడా ప్రభావితం చేసేలాగ పెద్దపెద్ద అక్షరాలతో వార్తలు రాయిస్తున్నారు. నారాయణకు వైఎస్ వివేకా కేసుకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. బ్రెయిన్ ట్యూమర్ తో నారాయణ చనిపోయారు. కల్లూరి గంగాధరరెడ్డిని 243వ సాక్షిగా ఉన్నాడు. దీర్ఘకాలంగా షుగర్ వ్యాధితో మృతి చెందారని. ఆయనది సహజ మరణం అని పోస్టుమార్టం రిపోర్టు కూడా ఉందని తెలిపారు. ఇక, శ్రీనివాసరెడ్డి 2018 సెప్టెంబర్‌లో ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల వేధింపుల కారణంగానే సూసైడ్ చేసుకున్నట్టు సూసైడ్ నోట్ రాశారని గుర్తుచేశారు. మరోవైపు వైఎస్ అభిషేక్‌రెడ్డి తీవ్ర అనారోగ్యంతో మృతి చెందారు. జగన్, సునీతమ్మ ఇద్దరికీ అభిషేక్ బంధువే అని వెల్లడించారు. మల్టీ ఆర్గన్స్ డేమేజ్ వలన అభిషేక్ మృతి చెందాడు. వాచ్‌మెన్ రంగన్నకు పోస్టుమార్టం అయ్యాక ఖననం చేశారు. కానీ, రంగన్న గురించి కేబినెట్‌లో చర్చించారు. డీజీపీతో పాటు కడప నుండి పోలీసు అధికారులు వచ్చి ప్రభుత్వ పెద్దల సందేశం తీసుకుని వెళ్లారు. రంగన్నకు 2ప్లస్ 2 గన్ మెన్ లతో జగన్ ప్రభుత్వం భద్రత కల్పించారు. చంద్రబాబు వచ్చాక 1ప్లస్ 1 భద్రతకు తగ్గించారని ఆరోపించారు. చంద్రబాబు ప్రభుత్వం ఇచ్చిన గన్‌మెన్ ఉండగా ఎలా అనుమానాస్పదంగా రంగన్న మృతి చెందారని ప్రశ్నించారు. ఇక, ఖననం చేసిన రంగన్న మృతదేహాన్ని మళ్ళీ బయటకు తీసి రీపోస్టుమార్టం చేస్తున్నారు. మరి పరిటాల రవి హత్యలో సాక్షుల మృతిపై చంద్రబాబు ఎందుకు విచారణ జరపలేదని నిలదీశారు పేర్ని నాని. ఎప్పుడో చనిపోయిన నారాయణ యాదవ్ మృతితో సహా అందరిపై విచారణ చేస్తారట. ఎవరిని ఇరికించటానికి విచారణల పేరుతో వ్యవస్థలను నాశనం చేస్తారని నిలదీశారు. ఎన్నికల హామీలను డైవర్షన్ చేయటానికి ఇలాంటి తప్పుడు వార్తలు, తప్పుడు విచారణలు చేయిస్తున్నారు. రంగన్న ఇచ్చిన 164 స్టేట్‌మెంటులో అవినాష్ రెడ్డి పేరు లేదు. అసలు ఏ సాక్షి కూడా అవినాష్ పేరు చెప్పలేదని మాజీ పేర్ని నాని తెలిపారు.

# ఏ కష్టం వచ్చినా ఫోన్ చేయండి

● ప్రతిభకు వికలత్వం అడ్డుకాదని నిరూపించిన మహిళలు ● నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

నంద్యాల, మార్చ్ 8 (నిఘా న్యూస్): ప్రతిభకు వికలత్వం అడ్డుకాదని బధిర మహిళలు నిరూపించారని, భారతదేశం మహిళలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని, ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలు రాష్ట్ర నలు మూలల నుంచి నంద్యాలకు వచ్చిన బధిర (మూగ, చెవిటి) మహిళల మధ్య ఘనంగా తాను జరుపుకోవడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. శనివారం నంద్యాల పట్టణంలో రాష్ట్ర స్థాయి బధిర (మూగ, చెవిటి) మహిళలు వేడుకగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకున్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ కొందరికి అన్ని అవయవాలు సక్రమంగా పనిచేసిన ఎన్నో తప్పులు చేస్తున్నారని, వాటికీ భిన్నంగా మూగ, చెవిటి (బధిర) మహిళలు వారిలో లోపం ఉన్నా ఉన్నత చదువులు చదివి తమ కాళ్ళపై తాము నిలబడుతూ ప్రభుత్వ, ప్రయివేట్ ఉద్యోగాలు చేస్తూ కుటుంబాలను పోషిస్తూ తాము ఎవరికీ తక్కువ కాదని నిరూపిస్తున్నారని వారికి నా హ్యాండ్సప్ అని ఎంపీ శబరి అన్నారు.

శుభ కార్యలలో కేక్ కట్ చేసి ఆనందం కోసం శబ్దంతో కూడిన చప్పట్లు కొట్టడం చూశామని, అయితే ఇక్కడ ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకల్లో మూగ, చెవిటి (బధిర) మహిళలు కేక్ కట్ చేయగానే రెండు చేతులు పైకెత్తి చేతులు ఊపుతూ ఆనందం వ్యక్తం చేయడం తనను కలిచి వేసిందన్నారు. వికలత్వం శాపం కాదని, వాటిని అధికమించి ముందుకు సాగే మహిళలు ఏ సమస్య, కష్టం వచ్చిన మీ ఎంపీ బైరెడ్డి శబరి ఉన్నారన్నది మరచి పోకుండా తనకు ఫోన్ చేయాలని ఎంపీ చెప్పడంతో మహిళలు ఆనందం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో అయ్యాలూరి మెట్ట వద్ద ఉన్న నవజీవన్ మూగ, చెవిటి పిల్లల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపాల్ పద్మావతి, బధిర మహిళా సంఘం రాష్ట్ర ఆర్గనైజర్ ఎం.మేరీ,రాష్ట్ర ఉపాధ్యక్షురాలు విష్ణుప్రియ,



రాష్ట్ర కమిటీ సభ్యురాల్లు టీఆర్వి సత్యవాణి, ధరణి, స్వర్ణ, మంజుల, వరలక్ష్మి, రామాంజనమ్మ, తిమ్మాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జూనియర్ అసిస్టెంట్ మూగి. వినీత, నంద్యాల జిల్లా కోర్టు జూనియర్ అసిస్టెంట్ పాశం వెంకట కళ్యాణి తదితర బధిర మహిళలు పాల్గొని అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని ఘనంగా సత్కరించారు.

## ముమ్మరంగా సాగుతున్న దేవాలయ ముఖ ద్వారం పనులు

### మాజీ సర్పంచ్ ముత్తినేని కోటేశ్వరరావు



అనంతగిరి, మార్చి 8 (నిఘా న్యూస్): మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామంలో కోదాడ శాసన సభ్యురాలు పద్మావతి రెడ్డి శ్రీ సీతారామచంద్ర స్వామి ముఖ ద్వారం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఏప్రిల్ ఆరో తారీఖున శ్రీరామ నవమి సందర్భంగా ముఖ ద్వారం నిర్మాణం శరవేగంగా కావాలని మాజీ సర్పంచ్ ముత్తినేని కోటేశ్వరరావు తెలిపారు. ఈ ముఖద్వారా నిర్మాణానికి దాతల భక్తులు సహకారంతో నిర్మిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ ముఖ ద్వారా నిర్మాణం వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు జరగవని ఆయన హామీ ఇచ్చారు. పది రోజుల్లో పనులు పూర్తవుతాయని తెలిపారు. అమీనాబాద్ ఊర్లోకి పోవాలనుకునేవాళ్ళు ఒకటోది స్కూల్ పక్కన ఉన్న బజారు. రెండవది ఇందిరమ్మ కాలనీ నుంచి పోయే బజారు. మూడవది రామినేని శీను బజారు నుంచి ఊళ్ళకి పోవచ్చు అని ఆయన సూచించారు. కొంతమంది ఆకతాయిలు కావాలని దురుద్దేశంతో నిర్మాణాన్ని ఆపాలని పనిగట్టుకుని ప్రచారం చేస్తున్నారు. కానీ ఎమ్మెల్యే సహకారంతో నిర్మాణాన్ని పూర్తి చేస్తామని తెలిపారు.

## ఎమ్మెల్సీ విజేత అంజిరెడ్డికి అభినందనలు

### శేరిలింగంపల్లి బిజెపి నేతల సన్మానం



శేరిలింగంపల్లి, మార్చ్ 8 (నిఘా న్యూస్): కరీంనగర్, నిజామాబాద్ ఆదిలాబాద్,మెదక్ జిల్లా పట్టభద్రుల, ఎమ్మెల్సీ ఎన్నికలలో ఘన విజయం సాధించిన అంజిరెడ్డిని శనివారం వారి నివాసంలో కలుసుకొని ప్రత్యేక అభినందనలు తెలియపరచడం జరిగిందని రంగారెడ్డి జిల్లా స్పోక్స్ పర్సన్ బిజెపి నాయకులు అజిత్ సేనాపతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో బీజేపీ చాలా సిట్లు గెలుస్తుంది అన్నారు. వెంకటరమణయ్య, పవన్, రామ్ చందర్, అమరేందర్ ప్రతాప్ సింగ్, రాజేష్ శెట్టి, రాంరెడ్డి తదితరులు కలిసి పాల్గొనడం జరిగింది.

## వివేకానంద నగర్‌లో మహిళా దినోత్సవ వేడుకలు



కూకట్‌పల్లి, మార్చి 8 (నిఘా న్యూస్): వివేకానంద నగర్ డివిజన్ అధ్యక్షులు వంశీ రెడ్డి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వంశీ రెడ్డి మహిళలందరికీ శుభాకాంక్షలు తెలియచేసారు. అనంతరం వారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందడుగు వేస్తూ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని, వారికి భూమాతకు ఉన్నంత సహనం, ఓర్పు ఉందని అనడంలో అతిశయోక్తి లేదని అన్నారు. బి.జి.పి ప్రభుత్వం బేటి బచావో–బేటి పడావో నినాదంతో మహిళల విద్యకు, సంక్షేమానికి అధిక ప్రాముఖ్యత ఇచ్చిందని, అంతేగాక వివిధ రంగాల్లో మహిళలు ఆర్థికంగా ఎదగడానికి వారికి ఎన్నో ప్రోత్సాహకాలను అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు శ్రీహరి యాదవ్, రేపన్ రాజు, నర్సింగ్ రావు, తిమ్మయ్య, కనకయ్య, లక్ష్మణ్, వేణు, లలితారెడ్డి, మమత, రేణుక, జయశ్రీ, బిజెపి కార్యకర్తలు, మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉప్పల్‌లో మహిళా దినోత్సవ వేడుకలు



ఉప్పల్, మార్చి 8 (నిఘా న్యూస్): ఉప్పల్ డివిజన్ లోని పలు కాలనీల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కార్పొరేటర్ రజిత రెడ్డి ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. టీవీ కాలనీ, ఉప్పల్ బాగాయత్ లో జరిగిన వేడుకలలో కార్పొరేటర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండి దేశాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. మహిళలకు రిజర్వేషన్ కేటాయించిన 32శాతాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పలు రకాల పోటీలలో ప్రతిభ కనబర్చిన మహిళలకు బహుమతులను అందచేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ భగాయత్ అసోసియేషన్, టీవీ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అభయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 5కే రన్

మౌలాలి, మార్చి 8 (నిఘా న్యూస్): అభయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళ దినోత్సవం సందర్భంగా ఏ ఎమ్ ఆర్ ప్లానెట్ నుండి జరిగిన 5కె రన్ లో ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సమాజంలో మహిళలు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. మగవారికి దీటుగా అన్ని రంగాల్లో రాణిస్తూ దేశాభివృద్ధిలో భాగస్వాములవ్వడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మీర్ పేట హౌసింగ్ బోర్డు కాలనీ డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మహేష్ గౌడ్, అభయ ఫౌండేషన్ చైర్మన్ ఉషా తదితరులు పాల్గొన్నారు.



## డిజిటల్ మీడియాతో... మహిళలపై ప్రభావం - పరిణామాలు అనే అంశంపై సదస్సు

### నీలం రాజశేఖరరెడ్డి పరిశోధన కేంద్రంలో మహిళా దినోత్సవ వేడుకలు

శేరిలింగంపల్లి, మార్చ్ 8 (నిఘా న్యూస్): కొండాపూర్‌లోని సిఆర్ ఫౌండేషన్ ఆవరణలో ఇంద్రజిత్ గుప్తా హాలులో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిచారు. ఈ సందర్భంగా "డిజిటల్ మీడియా –మహిళలు – ప్రభావం – పరిణామాలు" ఈ అంశంపై ఎండ్ నౌ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, కాలమ్ రచయిత, ఇంటర్నెట్ నీతి, డిజిటల్ వెల్ బీయింగ్ నిపుణుడు ,పబ్లిక్ పాలసీ ఔత్సహికులు డా.అనిల్ రాచమల్ల విపులంగా ప్రసంగించారు. డిజిటల్ మీడియా వల్ల మహిళలు, సమాజం మొత్తం ఏ విధంగా నష్ట పోతున్నారు అనే అంశంపై విపులంగా వివరించారు. నిత్య జీవితంలో అపరిచితులతో ఎలా ఉంటామో అలాగే అంతర్జాల వినియోగ సమయంలోను ఉంటే భద్రత మెరుగుగా ఉంటుందని చెప్పారు. వివిధ రకాల డిజిటల్ మోసాల గురించి విపులంగా వివరిస్తూ , ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరంగా చెప్పారు. సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 ను ఉపయోగించుకోవాలని చెప్పారు. ముఖ్యంగా సమాజంలో, ఈ డిజిటల్ యుగంలో మహిళల భద్రత సమస్యగా మారిందని, దీనిని మనం దైనందిన కార్యక్రమాల్లో వినియోగించే డిజిటల్ ఫ్లాట్ ఫామ్ ల గురించి తెలుసుకుని జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. అలాగే మన సోషల్ మీడియాలో వ్యక్తిగత సమాచారాలు ఎంత తక్కువగా షేర్ చేస్తే అంత మంచిదని చెప్పారు. వివిధ రకాల భద్రతా పోర్టల్స్ గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి ఏ.ఐ.టి.యు.సి అండ్ ఎన్.ఎఫ్.ఐ.డబ్లు మాజీ కార్యదర్శి డా.బివి విజయ లక్ష్మి అధ్యక్షత వహించారు. డా.అనిల్ రాచమల్లని ఎన్ఆర్ఆర్ రిసెర్చ్



సెంటర్ కమిటి సభ్యులు సెంట్రల్ యూనివర్సిటీ ఆచార్యులు డా.జె ప్రభాకర్ రావు సభకు పరిచయం చేసారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఎన్ ఆర్ ఆర్ రిసెర్చ్ సెంటర్, మహిళా సంక్షేమ కేంద్రం సంయుక్తంగా సరోజినీదేవి ఆసుపత్రి రిటైర్డ్ సర్జన్ డా.సరస్వతిని, సిఆర్ ఫౌండేషన్ ఆరోగ్య కేంద్రం డైరెక్టర్ డా.రజనిని ఘనంగా సన్మానించారు. కనిపర్తి జ్యోత్స్న వందన సమర్పణ చేసారు. ఈ కార్యక్రమంలో సి.ఆర్.ఫౌండేషన్ నిర్వాహకులు, వృద్ధాశ్రమవాసులు, ఎన్ఆర్ఆర్ రీసెర్చ్ సెంటర్ సభ్యులు, మహిళా సంక్షేమ కేంద్రం విద్యార్థినిలు, ఉపాధ్యాయులు అలాగే భాష్యం, ఇతర పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళల హక్కులే మానవ హక్కులు

● డిబిఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా శ్రామిక మహిళ దినోత్సవం ● డిబిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రౌతు రమేష్



హనుమకొండ, మార్చ్ 8 (నిఘా న్యూస్): అంతర్జాతీయ శ్రామిక మహిళ దినోత్సవం సందర్భంగా దళిత, బహుజన మహిళల పై పితృస్వామ్య కుల మత విద్వేష దాడులను వ్యతిరేకించాలని, ఆకాశంలో సగమని చేపుతునే బాలికలను గర్భంలోనే, పసిప్రాయంలోనే చంపేస్తున్నారని, దేశ వ్యాప్తంగా మహిళలపై జరుగుతున్న హత్యలు హత్య చారాలకు వ్యతిరేకంగా పోరాడాలని,మహిళల హక్కులే మానవ హక్కులని, అంబేద్కర్ అందించిన ఓటు హక్కు, రిజర్వేషన్లను మహిళలు అందిపుచ్చు కోవాలని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు రౌతు రమేష్ పిలుపునిచ్చారు. శనివారం హసన్‌పర్తి మండలం మడిపల్లి గ్రామంలో డిబిఎఫ్ ఆధ్వర్యంలో శ్రామిక మహిళ దినోత్సవాన్ని డిబిఎఫ్ రాష్ట్ర మహిళ నాయకురాలు బొర్ర సంపూర్ణ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. మాత సావిత్రి బాయి, అమ్మ రమాబాయి ముక్తి సాల్వే,ఫాతిమా షేక్, ఈశ్వరి బాయి,జల్కరి బాయిల,చాకలి ఐలమ్మల త్యాగాలను మహిళ మణులు మరవద్దన్నారు. మహిళలు పోరాడే తత్వాన్ని అలవరుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్, రాష్ట్ర మహిళ నాయకురాలు బొర్ర సంపూర్ణ, జిల్లా కార్యదర్శులు మేకల అనిత, చుంచు నరేష్, నాయకులు బొర్ర రాజశేఖర్, లత, రాధిక, ప్రసన్న కొమల తదితరులు పాల్గొన్నారు.

## హయత్ నగర్‌లో ఘనంగా మహిళా దినోత్సవం

● నిజమైన సమాజ సేవకులు పారిశుద్ధ్య కార్మికులే ● సన్మాన కార్యక్రమంలో కార్పొరేటర్ కళ్లెం



హయత్‌నగర్, మార్చ్ 8 (నిఘా న్యూస్): అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సన్మానించిన కాలనీ వాసులు. సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి. డివిజన్ లోని సుభద్ర నగర్ కాలనీ వాసులు కాలనీ సంక్షేమ సంఘ భవనం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని పారిశుధ్య కార్మికులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయంగానే కాక భారతదేశం లోనూ శ్రమ ఉత్పత్తిలో అగ్ర భాగాన నిలుస్తూనే రాజకీయ రంగంలోనూ గొప్పగా రాణిస్తున్నారన్నరు. మహిళా దినోత్సవం సందర్భంగా కేవలం ఒక్కరోజే కాకుండా మూడు వందల అరవై ఐదు రోజులు మహిళల పట్ల గౌరవ భావంతో మెలగాలన్నారు. డివిజన్ పరిధిలో మహిళల పట్ల దుశ్చర్యలు అమానవీయ ప్రవర్తనలు చర్యలకు వ్యతిరేకంగా స్త్రీలందరూ ముందుండి పోరాడాలన్నారు. సమాజంలో అక్కడక్కడ స్త్రీలపై జరుగుతున్న అమానవీయ చర్యల్ని మహిళలు ఒక్కటిగ ఖండించినప్పుడే అత్యాచారాలు తగ్గుతాయని అది మన ప్రాంతానికే కాక దేశానికి గర్వకారణంగా ఉంటుంది అన్న కార్పోరేటర్ కళ్లెం. ప్రధాని మోది నాయకత్వంలోని భాజాపా ప్రభుత్వం మహిళలకు గౌరవం కల్పిస్తూ సుకన్యా సంవృద్ధి యోజనా కార్యక్రమాన్ని తీసుకొచ్చిందన్నారు. ఆ పథకం ద్వారా ఎందరో మహిళలు లబ్ధి పొందుతున్నారని గుర్తు చేశారు. అంతే కాకుండా ముస్లీం మహిళాపై ట్రిపుల్ తలాక్ పేరుతో జరుగుతున్న అన్యాయానికి అమానవీయతకు వ్యతిరేకంగా ట్రిపుల్ తలాక్‌ను రద్దు చేసి వారికి గౌరవాన్ని కల్పించారు.

ప్రభుత్వం మహిళలకు యాబై శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నదని ఈ అవకాశాన్ని వినియోగించుకొని అనేక రంగాలలో నేటి మహిళలు మహోన్నతంగా ఎదుగుతున్నారన్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి మహిళ తనకు తాను ఎదుగుతూ సాటి మహిళలలో సామాజికంగా మార్పు తీసుకు రావాలని రాజకీయ పరంగా వ్యాపార పరంగా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సుభద్ర నగర్ కాలనీ అధ్యక్షులు లక్ష్మణ స్వామి సీనియర్ సిటిజన్ కె ఎస్ ఎల్ మూర్తి బిజెపి డివిజన్ ప్రధాన కార్యదర్శి గోవింద చారి కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు హర గోపాల్ ఈ ఎస్ ఆర్ మూర్తి సుబ్బలక్ష్మి నిర్మల సుభద్ర ఫణి కుమార్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

హబ్సిగూడ, మార్చి 8(నిఘా న్యూస్): హబ్సిగూడ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రామంతపూర్ లోని ఎస్‌విఎం గ్రాండ్ హోటల్లో జరిగిన మహిళా దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా దినోత్సవం సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని మహిళ సోదరీమణులు అందరికి శుభాకాంక్షలు తెలిపారు. స్త్రీలు అన్ని రంగాల్లో రాణించాలని, విద్యార్థినులు ఇష్టంతో విద్యను అభ్యసిస్తే ఉన్నత శిఖరాలను చేరుకుంటారని అన్నారు.డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చాలా గొప్ప పనిచేశారని, భారత రాజ్యాంగంలో మహిళలకు సమాన హక్కులు కల్పించారని అన్నారు.మహిళలందరూ పురుషులతో పోటీ పడుతూ అన్నిరంగాలలో ముందుకు సాగాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్ గిరి పార్లమెంట్ బి ఆర్ ఎస్ పార్టీ ఇంఛార్జి రాగిడి లక్ష్మారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు పసుల ప్రభాకర్ రెడ్డి, మాజీ డివిజన్ అధ్యక్షులు డాక్టర్ బి.వి.చారి మాజీ ప్రధాన కార్యదర్శి సోమిరెడ్డి, లక్ష్మి నారాయణ, కైలాష్ పాతి గౌడ్, యాదయ్య,సరిత గౌడ్, మాజీ అధ్యక్షురాలు యాదమ్మ, రజిత రెడ్డి, కల్పన రెడ్డి, లక్ష్మి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి యువజన కాంగ్రెస్ సాయం



హబ్సిగూడ, మార్చి 8 (నిఘా న్యూస్): ఉప్పల్ నియోజకవర్గం హబ్సిగూడ డివిజన్ నవరంగ్ గూడకి చెందిన కాంగ్రెస్ నాయకులు నవీన్ తల్లి ఒగ్గు సుజాత అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ సుజాత భౌతిక కాయానికి నివాళులర్పించి, వారి కుటుంబానికి అండగా ఉంటానని ధైర్యాన్నిచ్చి ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా అరుణ్ పటేల్ మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డితో మాట్లాడి వారి కుటుంబానికి ఉద్యోగం ఇప్పిస్తానని మాట ఇవ్వడం జెరిగింది. ఈ కార్యక్రమంలో హబ్సిగూడ డివిజన్ నాయకులు సురేష్, లక్ష్మి, పాషా, సుమిత్, సాయి కాలనీ వాసులు పాల్గొన్నారు

## మహిళ హక్కులపై అవగాహన కలిగి ఉండాలి

### మహిళా దినోత్సవ సభలో న్యాయవాది పద్మావతి

ఖమ్మం, మార్చి 8(నిఘా న్యూస్): మహిళా చట్టాలను సద్వినియోగం చేసుకోవాలని చట్టాల రక్షణతో జీవితంలో ఎదురయ్యే ఇబ్బందులను అధిగమించవచ్చునని ప్రముఖ సీనియర్ న్యాయవాది పొలిశెట్టి పద్మావతి తెలిపారు.హక్కుల సాధన చైతన్యంతో వివక్షను రూపుమాపవచ్చన్నారు.భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యూ) ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శనివారం స్థానిక గిరిప్రసాద్ భవన్లో మహిళా దినోత్సవ సభ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు పోటు కళావతి అధ్యక్షతన జరిగింది.సభకు ముఖ్య అతిథిగా హాజరైన పొలిశెట్టి పద్మావతి మాట్లాడుతూ మారిన సామాజిక పరిణామాలకు అనుగుణంగా అనేక మహిళా చట్టాలు రూపొందించబడ్డాయన్నారు. గృహహింస మొదలు మహిళలు ఎదుర్కొనే ప్రతి సమస్యకు చట్టంలో పరిష్కారం ఉందని ఆమె తెలిపారు. మహిళల్లో చట్టాల ద్వారా వివక్షను ఎదుర్కొనే చైతన్యం రావాలన్నారు. ఆధునిక సమాజంలోని మహిళలు వివక్షను, ఇబ్బందులను ఎదుర్కోవడం శోచనీయమన్నారు. ప్రముఖ న్యాయవాది ఓరుగంటి శేషగిరిరావు మహిళా చట్టాలు వినియోగం అనే అంశంపై ప్రసంగించగా, పరిణామ క్రమం – మహిళా చైతన్యంపై ఎద్యుకేషన్ సబ్ కమిటీ బాధ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి ప్రసంగించారు. సభకు ముందు మహిళా సమాఖ్య పతాకాన్ని పోటు కళావతి ఆవిష్కరించారు. ఈ సభలో మహిళా సమాఖ్య గౌరవాధ్యక్షురాలు తాటి నిర్మల, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏపూరి లతాదేవి, మహిళా సమాఖ్య బాధ్యులు దండి రాజేశ్వరి, బాగం అహల్య,జమ్ముల లక్ష్మి, కె.ఉష, సరోజినమ్మ, మేళ్లచెరువు లలిత, లక్ష్మి, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.






మ్మెల్యే కాలేరు వెంకటేష్ సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును విక్రమ్ కుమార్‌కు తన కార్యాలయంలో అందజేసిన అంబర్ పేట డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు సిద్ధార్థ్ ముదిరాజ్. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వీరేష్, నరేంద్ర ముదిరాజ్, దశరథ్, సురేష్ ముదిరాజ్, మహేష్ గౌడ్, గోపి ముదిరాజ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

– అంబర్ పేట మార్చ్ 8(నిఘా న్యూస్):

## సిపిఐ (ఎంఎల్) ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం



**సీతానగరం, మార్చి 8 (నిఘా న్యూస్):** రాజానగరం నియోజవర్గం సీతానగరంలో సిపిఐ ఎంఎల్ రాష్ట్ర కార్యదర్శి పలివేల వీరబాబు ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు జిల్లా మహిళ అధ్యక్షురాలు కారం మల్లయ్య మ్మ, రాజానగరం నియోజకవర్గ అధ్యక్షురాలు పలివేల జ్యోతి, జనసేన పార్టీ మండల కమిటీ సభ్యురాలు వరలక్ష్మి, పార్టీ కార్యాలయం ఇన్చార్జ్ రామలక్ష్మి తదితరుల సుమారు వందమంది మహిళలకు చీరలు అందజేశారు.

## కక్షి దారులకు పులిహోర ప్యాకెట్లు అందజేత



**ఇల్లందు, మార్చి 8(నిఘా న్యూస్):** ఇల్లందు కోర్టు ఆవరణలో శనివారం జాతీయ మెగా లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఆర్యవైశ్య మహాసభ, వాసవి క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో వివిధ కేసులలో హాజరైన కక్షిదారులకు ఇల్లందు కోర్టు జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కీర్తి చంద్రిక రెడ్డి డిఎస్పి చంద్ర భాను చేతుల మీదుగా పులిహోర ప్యాకెట్లు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మెజిస్ట్రేట్ కీర్తి చంద్రిక రెడ్డి మాట్లాడుతూ మహిళలు ఆత్మస్థైర్యంతో అడుగు ముందు కేయాలని పేర్కొన్నారు. సమాజంలోని అవకాశాలను అందుకుని ఆదర్శవంతంగా నిలవాలని మహిళలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐ. బత్తుల సత్యనారాయణ, న్యాయవాదులు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రవి కుమార్, ఉమామహేశ్వరరావు, జాయింట్ సెక్రెటరీ కీర్తి కార్తిక్, మాజీ ఏజీపీ కలవల సుధాకర్, దంతాల ఆనంద్, ఆర్యవైశ్య మహాసభ మండల, యువజన సంఘం అధ్యక్షులు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు, నరేంద్రుల అను బాబు, వాసవి క్లబ్ అధ్యక్షుడు భోనగిరి రవి కిరణ్ సత్యంధర్, నాగరాజు పోలీస్ శాఖ, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సుదిమళ్ళ పంచాయితీలో మహిళా దినోత్సవం







**ఇల్లందు, మార్చి 8 (నిఘా న్యూస్):** ఇల్లందు మండలం సుదిమళ్ళ గ్రామపంచాయితీలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మాజీ సర్పంచ్ కల్తి పద్మ ఆధ్వర్యంలో ఆశ వర్కర్లను, అంగన్వాడీ, గ్రామపంచాయతీ సిబ్బందికి బహుమతులు అందించి శాలవాలతో సత్కరించి ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలంటే మహా శక్తి అని ఏ పనినైనా పట్టుదలతో సాధించి తీరుతారంటూ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లీస్ స్టేషన్‌లో ఘనంగా మహిళా దినోత్సవం



**ఇల్లందు, మార్చి8 (నిఘా న్యూస్):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఇల్లందు పోలీస్ స్టేషన్ లో వివిధ హెూదాలో పనిచేస్తున్న మహిళా సిబ్బందిని, ఎస్ఐ షైనా ను మహిళా కానిస్టేబుల్స్ శకుంతల, శిరోమణి, సునీత లను ఇల్లందు డిఎస్పి చంద్ర భాను, సీఐ బత్తుల సత్యనారాయణ, ఆధ్వర్యంలో ఘనంగా శాలవాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు,సృష్టికి మూలం,అర్థం చేసుకునే ఓర్పు అంతులేని సహనం. సాధించగలిగే మనోబలం గుండెల్లో దాచుకునే ఔదార్యం అదే మహిళల గొప్పతనం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### స్వయం ఉపాధితో..

# మహిళలు ఆర్థికంగా ఎదగాలి




ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ

**కోరుకొండ, మార్చి 8 (నిఘా న్యూస్):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని రాజానగరం రాయల్ ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలో పాల్గొన్న రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ, బత్తులవెంకటలక్ష్మి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల సాధికారిత దిశగా మన అందరి కర్తవ్యాన్ని గుర్తుచేసే రోజు కావడం విశేషమన్నారు.మహిళలు అన్ని రంగాల్లోకి ముందుకు రావాలంటే, విద్యా, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో సరైన భాగస్వామ్యం అనేది తప్పనిసరి ఆయన పేర్కొన్నారు. మహిళా హక్కులతో పాటు, సమానత్వం, సాధికారత సాధించడం కోసం అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకోవడం ముఖ్య ఉద్దేశమని. సమాజంలో మనం ఒక మహిళను బలపరిస్తే, ఆమె కుటుంబాన్ని బలపరుస్తుందని, ఒక కుటుంబం బలంగా ఉంటే సమాజం అభివృద్ధి చెందుతుందనే నినాదంతో మనమందరం ముందుకు వెళ్లినప్పుడే ఈ సమాజంలో ఆనందం ముందుకు వెళ్తుందని అన్నారు. 76 ఏళ్ల స్వాతంత్ర దేశంలో మనువాద అకృత్యాలైన, సతీసహగమనం, బాల్యవివాహాలు వంటి సామాజిక దురాచారాల నుండి బయటపడి, నేడు సమాజంలో స్త్రీ ఒక ప్రత్యేక గుర్తింపును సాధించుటకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.నా సహచర తోబుట్టువులు, జనసేన వీర నారీమణులు, నియోజకవర్గ మహిళా సహెూదరులందరికి పేరుపేరునా అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం మహిళల అభ్యున్నతికై పాటుపడుతూ ప్రతీ మహిళకు ఆదర్శంగా నిలుస్తున్న పలువురుని దుశ్శాలువాలతో సత్కరించిన జనసేన కో–ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి. ఈ సందర్భంగాఆమె మాట్లాడుతూ నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు బాగుంటేనే ఆ కుటుంబం బాగుంటుందని, నేటి సమాజంలో అన్ని రంగాలలో మహిళలకు సమపాళ్లలో ప్రాధాన్యత లభిస్తుంది అని, దేశ స్థితి గతులు మార్చడం లో మహిళలు ప్రముఖ పాత్ర పోషిస్తున్నారు అని తెలిపారు. మహిళలు అన్నీ రంగాలలో రాణించాలని ఆకాంక్షించారు. అనంతరం ఈ వేడుకలలో పాల్గొన్న మహిళలందరూ కలిసి బత్తుల వెంకటలక్ష్మిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు భారీగా పాల్గొన్నారు.

## ఉప్పల్ భగాయత్‌లో మహిళా దినోత్సవ వేడుకలు



**ఉప్పల్, మార్చి 8(నిఘా న్యూస్):** అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ మేకల మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో భగాయత్‌లో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ నియోజకవర్గ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, మల్కాజ్గిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి, రాష్ట్ర బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు డాక్టర్ మేకల శిల్పా రెడ్డి, ఉప్పల్ కార్పొరేటర్ రజిత రెడ్డి, రామంతపూర్ కార్పొరేటర్ శ్రీవాణి, రామంతపూర్ మాజీ కార్పొరేటర్ గంధం జోత్స్న, బిఆర్ఎస్ పార్టీ నాయకురాలు కల్పన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వేడుకలలో ఆటల, పాటల, సాంస్కృతిక, కార్యక్రమాల్లో అత్యధిక సంఖ్యలో మహిళలు పాల్గొనడం జరిగింది. ఆటల, పాటల కార్యక్రమాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేయడం జరిగింది.ఈ వేడుకలలో చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలతో వీక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఉప్పల్ పోలీస్, వైద్య, మున్సిపల్, శాఖలలో విధులు నిర్వహించే వారిలో ఉత్తమ మొదటి ఇద్దరు మహిళ కానిస్టేబుల్స్, ఉత్తమ మొదటి ఇద్దరు నర్సులు, ఉత్తమ మొదటి ఇద్దరు పారిశుద్ధ కార్మికులకు వారి ప్రతిభకు తగు గౌరవాన్ని ఇస్తూ వారిని ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మా రెడ్డి శాలువతో సన్మానించి తగు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు వక్కంటి శ్రీనివాసరావు, సంగమేశ్వర్ రెడ్డి, సుభాన్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, శివప్రసాదరావు, అంజిరెడ్డి, వెంకటయ్య, రవీందర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, చిరంజీవి, చంద్రశేఖర రావు, బంగ్లా శ్రీనివాస్ రెడ్డి, నరేంద్ర చౌదరి, గణేష్, విష్ణువర్ధన్ రెడ్డి, వినయ్ సాగర్, కోటేశ్వరరావు, అత్యధిక సంఖ్యలో మహిళలు, భగాయత్ వాసులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## పోచారంలో శ్రామిక మహిళా దినోత్సవం




ఘట్‌కేసర్, మార్చి 8 (నిఘా న్యూస్): పోచారం మున్సిపాలిటీ పరిధిలోని చౌదరి గూడ గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు చింతల యాదయ్య, మండల కార్యదర్శి ఎన్ సబిత మాట్లాడుతూ అంతర్జాతీయ శ్రామిక మహిళలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. దోపిడీలపై పోరాటమే మహిళా దినోత్సవం. ప్రపంచవ్యాప్తంగా మహిళలు మార్చి 8వ తేదీ అంతర్జాతీయ శ్రామిక దినోత్సవంగా జరుపుకుంటారని ఆయన వివరించారు. ప్రజాస్వామ్యం సోషలిజం కోసం పోరాటం చేస్తున్న ప్రపంచవ్యాప్తంగా విప్లవం మహిళలకు సంఘీభావం ప్రకటించే సందర్భముగా ఈ సదస్సు తీసుకున్న నిర్ణయంతో ప్రపంచ అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం ఉనికిలోకి వచ్చిందని ఆయన మహిళలకు తెలియజేశారు. ఆనాటి సమాజంలో మహిళలు పోషించిన విప్లహాత్మక పాత్రను గమనించ గలిగారని ఆయన అన్నారు. అనంతరం మండల కార్యదర్శి సబిత మాట్లాడుతూ పోరాటాల ద్వారా ఎన్నో ముందడుగులు వేశారని నేటి మహిళలు విముక్తి కోసం పెట్టుబడిదారీ వ్యవస్థను సర్వనాశనం చేసి సోషలిస్ట్ వ్యవస్థను స్థాపించే పోరాటంలో భాగంగా కావాలనే సంకల్పాన్ని తీసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో శ్రామిక మహిళలు ఎల్లమ్మ, యాదమ్మ, సత్తమ్మ, రేణుక, రజిత సుశీల, లక్ష్మి, సుజాత, సుమిత్ర, భారతమ్మ, అంజమ్మ, వజ్రమ్మ, లావణ్య, నాగమ్మ, లత మంజుల, నరసమ్మ, సరిత, చంద్రమౌళి, బిక్షపతి, లక్ష్మణ్ కనకరాజు సుధాకర్, నరేష్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## తుర్కపల్లిలో మహిళా దినోత్సవ వేడుకలు



- మహిళలను గౌరవిద్దాం
- మాజీ సర్పంచ్ కాశోల్ల పద్మ

**ముస్తాబాద్, మార్చి 8(నిఘా న్యూస్):** ముస్తాబాద్ మండలం తుర్కపల్లి గ్రామంలోని గ్రామపంచాయతీ వద్ద అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మాజీ సర్పంచ్ కాశోల్ల పద్మ ఆధ్వర్యంలో మహిళలకు గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామసభలో ఆమె మాట్లాడుతూ మహిళలకు గల హక్కులు సాధికారత,సమాజ అభివృద్ధిలో మహిళల పాత్రను గుర్తించడం వంటి విషయాలపై చర్చించడం జరిగిందన్నారు. ప్రతీ సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా మార్చి 8న జరుపుతారు. ఈ దినోత్సవాన్ని మొదట అంతర్జాతీయ మహిళా శ్రామిక దినోత్సవంగా పిలిచేవారని వివిధ ప్రాంతాలలో ఈ ఆచరణ మహిళలకు గౌరవం, గుర్తింపు నిస్తోంది. ప్రేమల గురించిన సాధారణ ఉత్సవం నుండి మహిళల ఆర్థిక, రాజకీయ, సామాజిక సాధనల ఉత్సవంగా వుంటుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా మహిళల రాజకీయ, సామాజికహక్కుల పోరాటంపై జాగృతి పెంచే విధంగా జరుపుతారని ఈ రోజున కొంతమంది మహిళలు వంకాయ రంగు రిబ్బనులు ధరిస్తారని పేర్కొన్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఆధునిక మహిళలు పురుషులపై ఆధారపడే అవసరం లేకుండా చదువు ఉద్యోగం రాజకీయంగా ముందుకు సాగుతున్నారని ప్రతి అంశంలోనూ స్వతంత్రంగా, ఆత్మవిశ్వాసంతో ప్రతి మహిళ ముందడుగు వేస్తోందని పురుషులతో సమానంగా ఎదుగుతున్నారని కొనియాడారు. స్త్రీ శక్తి అసాధారణమైనది. ఆమె ఎక్కడ పని చేసినా కూడా ఆ ప్రదేశం భోగ భాగ్యాలతో వర్ధిల్లుతుంది. ఆమె తన చుట్టూ ఉన్న ప్రపంచంలో మార్పు తెచ్చేందుకు ఎంతో కృషి చేస్తుంది. పిల్లల్ని పెంచడం, కుటుంబాన్ని నిర్మించడం, పెద్దవారి బాగోగులు చూసుకోవడం వంటి వాటిలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. మహిళల విజయాలను తలచుకొని నిర్వహించుకోవడానికి ఒక రోజు ప్రత్యేకంగా ఉండడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవం మన జీవితంలో, సమాజంలో మహిళల ప్రాముఖ్యతను గుర్తించి వారికి తగిన అవకాశాలను కల్పిస్తారని కోరుకుందామని తమ అభిప్రాయాన్ని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి పాల్వాయి కిషోర్, పంచాయతీ కార్యదర్శి కావటి పరశురాములు, ఫీల్డ్ అసిస్టెంట్ దుర్గాప్రసాద్, వీవో అధ్యక్షురాలు చింతకింది లావణ్య, వివోఏ నగునూరి జమున, అంగన్వాడీ టీచర్ రొడ్డ బాల లక్ష్మి, ఆశా వర్కర్ నల్ల భారతి, మహిళా సంఘాల సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కాచిగూడ ఇన్స్పెక్టర్ గా జ్యోత్స్న



**అంబర్‌పేట, మార్చ్ 8 (నిఘా న్యూస్):** కాచిగూడ పోలీస్ స్టేషన్ నూతన ఇన్స్పెక్టర్‌గా తల్లోజు జ్యోత్స్న శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. 2004 బ్యాచ్‌కు చెందిన జ్యోత్స్న సెంట్రల్ జోన్ మహిళా పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓ పనిచేశారు. మహిళా దినోత్సవం సందర్భంగా నగర పోలీస్ కమిషనర్ సివి ఆనంద్ జ్యోత్స్నను కాచిగూడ ఇన్స్పెక్టర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు, నేరాల నివారణకు కృషి చేస్తానని తెలిపారు.

## అంగన్వాడీ కేంద్రంలో మహిళా దినోత్సవం



**అంబర్‌పేట, మార్చ్ 8(నిఘా న్యూస్):** అంబర్‌పేట డివిజన్ ప్రేమనగర్‌లోని అంగన్వాడీ కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో తెలంగాణ బిసి విద్యార్థి విభాగం నాయకుడు రాజశేఖర్ గంగపుత్ర ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో పేదలకు సేవలందిస్తున్న స్టాఫ్ నర్స్‌ల,ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లను రాజశేఖర్ శాలువాతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తగిన ప్రోత్సాహం అందితే మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రమీల, దేవయానీ, స్వరూప, శోభ, లావణ్య, రేఖ, రజిత, రేణుక, వినయ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

### హాజరైన హైకోర్ట్ మాజీ న్యాయమూర్తి జస్టిస్ వామన్ రావు



**హైదరాబాద్, మార్చి 8 (నిఘా న్యూస్):** మహిళలు స్వయం సమృద్ధి సాధించడం వల్ల సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం పెరుగుతాయని హైకోర్టు మాజీ న్యాయమూర్తి, ఏపీ అడ్మిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ కోర్టు మాజీ చైర్మన్ జస్టిస్ వామన్ రావు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్(టీసీసీ) రాష్ట్ర అధ్యక్షులు డా.రాజ్ నారాయణ ముదిరాజ్ ఆధ్వర్యంలో శనివారం ఇందిరా ప్రియదర్శిని ప్రభుత్వ డిగ్రీ మహిళా కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థినిలు ఎ.సృజన గౌడ్, రేసు వైష్ణవి, తహసీన్ సభలను జస్టిస్ వామాన్ రావు ఘనంగా సన్మానించారు. అమెరికా చికాగో రాష్ట్రానికి చెందిన సంస్థ సుబేదర్ అమీర్ అలీ ఖాన్, గ్లోబల్ పీస్ ఫౌండేషన్, ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు ఫరూక్ అలీ ఖాన్, విద్యావేత్త ఇట్టా ఉదయశ్రీ, యాస్మిన్ కౌసర్, డా.ధనంజయ్ హైకోర్టు న్యాయవాది, విద్యావేత్త డా.రవితేజ తదితరులు ప్రసంగించారు.

## మహిళా దక్షత సమితి ఆధ్వర్యంలో ఉమెన్స్ డే



**హైదరాబాద్, మార్చి 8 (నిఘా న్యూస్):** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నగరంలోని మహిళా దక్షత సమితి విద్యాసంస్థల్లో ఘనంగా నిర్వహించినట్లు సంస్థల అధ్యక్షురాలు డా.సరోజ్ బజాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. గత నాలుగు దశాబ్దాలుగా విద్య ద్వారా మహిళల సాధికారతకు అంకితమైన మహిళా దక్షత సమితి దీర్ఘకాలిక కృషిని వివరించారు. అనాథలు, ఒంటరి తల్లిదండ్రుల కుమార్తెలు, దినసరి కూలీల పిల్లలతో సహా వెనుకబడిన నేపథ్యాలకు చెందిన బాలికలకు అవకాశాలను అందించడానికి సంస్థ నిబద్ధతను తెలిపారు. వేలాది మంది యువతులకు విద్య, హాస్టల్ సౌకర్యాలు, పోషణ వాతావరణాన్ని కల్పించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉషా గోపాలరత్నం, సుధా దేవ్ జీ వర్మ, వివిధ రంగాల్లోని మహిళా ప్రముఖులు పాల్గొన్నారు.

## పేషేంట్ ఫ్రెండ్లీ ఆఫర్స్ ప్రారంభించిన ఫెర్నాండెజ్ ఫౌండేషన్

**హైదరాబాద్ద, మార్చి 8 (నిఘా న్యూస్):** యుక్త వయసు నుంచి తల్లి అయ్యే వరకు ప్రతీ మహిళ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ఫెర్నాండెజ్ ఫౌండేషన్ చైర్‌పర్సన్, ఎండీ డాక్టర్ ఎవీటా ఫెర్నాండెజ్ సూచించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని 'హర్ హెల్త్ హర్ వాయిస్' క్యాంపెన్ ప్రారంభించినట్లు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ గ్లోబల్ థీమ్ కింద 'ఫర్ ఆల్ వుమెన్ అండ్ గర్ల్స్' మరింత మెరుగైన వైద్య సౌకర్యాలు అందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ఎంచుకుందని అన్నారు. మొత్తం ఎనిమిది వీడియోల ద్వారా క్లిష్టమైన ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. దీనితో పాటు ఈ వారం మొత్తం పేషేంట్ ఫ్రెండ్లీ ఆఫర్స్‌ను తీసుకొచ్చినట్లు తెలిపారు. యువతులు, మహిళల ఆరోగ్యాన్ని ప్రాధాన్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ కార్యక్రమాన్ని ఎంచుకున్నట్లు చెప్పారు. ప్రతీ మహిళకు మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించడమే ధ్యేయంగా ముందుకు సాగుతాం అన్నారు. మహిళా దినోత్సవ ప్రత్యేక డిస్కౌంట్స్, కూపన్స్ అందిస్తున్నామని చెప్పారు.





అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్ స్టేషన్ లో పని చేస్తున్న మహిళలను స్టేషన్ హౌస్ ఆఫీసర్ అంజిరెడ్డి వారిని శాలువాలతో సన్మానించారు. మహిళలు స్వశక్తితో ఎదిగి అన్ని రంగాలలో రాణించాలని కోరారు.

– అబ్దుల్లాపూర్‌మెట్, మార్చ్ 8 (నిఘా న్యూస్):



బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో పి.వెంకన్న డిప్యూటీ ఈఈ గా భాద్యతలు స్వీకరించారు. మీర్పేట మున్సిపల్ కార్పొరేషన్ నుండి బదలీ పై వచ్చారు.

– బాలాపూర్, మార్చ్ 8 (నిఘా న్యూస్):

## శిల్పారామంలో నృత్య ప్రదర్శనలు



**ఉప్పల్, మార్చి 8(నిఘా న్యూస్):** ఉప్పల్ మినీ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం సాయంత్రం చారుకేశి ఫైన్ ఆర్ట్స్ గురువులు, శిష్య బృందం వారు భరతనాట్యం కోలాటం, కర్ణాటక గాత్ర కచేరి నిర్వహించారు. భరత నాట్య ప్రదర్శనలో పుష్పాంజలి, మల్లరి, కోలాటం, శ్రీ రాఘవం, తులసీదాస్ భజన, తిల్లాన అంశాలను నిత్యశ్రీ,లోహిత, ధనుష్క,అక్షర, నవరత్న, ఆముక్తరెడ్డి, రుహిక, అద్వైత మొదలైనవారు ప్రదర్శించి మెప్పించారు. కర్ణాటక గాత్ర కచేరీలో రామకోదండ రామ, గణేశా, చక్కని తల్లికి, నగుమోము, పలుకే బంగారమయేన్నా, ముద్దుగారే యశోద, కృతులను వంశిక, వర్ణిక, మోక్ష శ్రీ, వైష్ణవి, సంవిక, సుహానా, లక్షిత, గురువులు స్వర్ణ మంగళంపల్లి కచేరి అందరిని ఆకట్టుకున్నవి.

## విద్యతోనే సమాజంలో గుర్తింపు : సిద్దాల బీరప్ప




**బాలాపూర్, మార్చ్ 8 (నిఘా న్యూస్):** విద్యతోనే సమాజంలో మంచి గౌరవం గుర్తింపు ఉంటుందని లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ సిద్దాల బీరప్ప అన్నారు. యాంజాల్‌లోని లార్డ్స్ స్కూల్ 20వ వార్షికోత్సవ వేడుక రిథమ్2025 పేరుతో నిర్వహించిన కార్యక్రమానికి టిపిసిసి సెక్రెటరీ కొత్త కురుమ శివకుమార్, 21వ వార్డు కౌన్సిలర్ కొత్త కురుమ మణెమ్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ని తరాల వారికైనా తరగని ఆస్తి విద్య అని, అది ప్రతి ఒక్క విద్యార్థి, విద్యార్థినుల హక్కు అని అన్నారు. విద్యార్థులు ఉన్నతంగా రాణించాలంటే స్కూల్ టీచర్స్ తో పాటు తల్లిదండ్రుల పాత్ర కూడా ఎంతగానో అవసరమని అన్నారు. విద్యార్థులు నేటి సాంకేతిక విద్యను సక్రమంగా ఉపయోగించుకోవాలని సూచించారు . ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి , లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డైరెక్టర్స్ శ్రీలత ,లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డిన్ సతీష్ కుమార్ ,వైస్ ప్రిన్సిపల్ బెర్లు వెంగల్ రెడ్డి, అన్ని బ్రాంచెస్ ప్రిన్సిపల్స్ , ఇన్చార్జి రేఖ తదితరులు పాల్గొన్నారు.

## రైల్వేలో మహిళా టెక్నీషియన్‌కు అభినందనల వెల్లువ



**బాలాపూర్, మార్చ్ 8 (నిఘా న్యూస్):** వృద్ధాప్యంలో ఉన్న తన తల్లి, అనారోగ్యంతో జీవితకాలం మంచానికే పరిమితమైన సోదరుడిని చూసుకుంటూ దక్షిణ మధ్య రైల్వేలో కఠినతరమైన ఉద్యోగం చేస్తూ పలు సందర్భాలలో ప్రజా అవగాహన, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొంటున్న వాక లక్ష్మీ శైలజను పలువురు అభినందించారు. రైల్వేస్‌లో రైల్వే వీల్స్‌కు సంబంధించిన పనులను మగవాళ్ళతో సమానంగా విధులు నిర్వహిస్తూ, తోటి ఉద్యోగులతో సహా అందరి ఔరా అనిపిస్తున్నారు. నేటి సమాజంలో మహిళలు అన్నిరంగాలలో తమ ప్రతిభ కనబరుస్తూ తమ పదవులకు వన్నె తెస్తున్నారని అభిప్రాయపడుతున్నారు. మహిళల దినోత్సవం సందర్భంగా మహిళను పలువురు అభినందించారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తేనే అభివృద్ధి

### ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దుర్గ లత



**శంషాబాద్, మార్చి 8 (నిఘా న్యూస్):** మహిళలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దుర్గ లత వెల్లడించారు. శంషాబాద్ సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ డాక్టర్ దుర్గ లత అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని మాట్లాడుతూ ఆసుపత్రి మహిళా డాక్టర్లకు, మహిళ వైద్య సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు విద్యారంగంలో రాణిస్తేనే ప్రభుత్వ ఉద్యోగాలు లభిస్తాయని వెల్లడించారు. ప్రతి అంశంపై అవగాహన పెంచుకుని మహిళలు పారిశ్రామిక రంగంలో రాణించాలని కోరారు. మహిళలు లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని వెల్లడించారు. ధైర్య సాహసాలు నిండుగా ఉంటే అనుకున్నది సాధించవచ్చునని కితాబునిచ్చారు. మహిళలు భయాన్ని వీడి ధైర్యంగా అన్ని రంగాల్లో ముందుకు వస్తారని ఆకాంక్షించారు. ఉద్యోగాలు, వ్యాపార రంగాల్లో, రాజకీయాల్లో ధైర్యంగా రాణించి మహిళా శక్తిని నిరుపిస్తారని ఆకాంక్షించారు. ఆడపిల్లల ఎదుగుదలకు సమాజం కృషి చేయాలని కోరారు.

# ఏ రంగంలో ఉన్నా గౌరవం పెరిగేలా పనిచేయాలి



- కలెక్టరేట్‌లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం
- కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్, మార్చ్ 8 (నిఘా న్యూస్):** మహిళలు ఉన్నత చదువులు చదివి, ఆర్థిక ప్రగతి సాధిస్తేనే సమాజం అభివృద్ధి చెందుతుందని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ ఆడిటోరియంలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మహిళలను ఉద్దేశించి మాట్లాడారు. మహిళలు తప్పనిసరిగా చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు నేరమని, బాలురతో సమానంగా బాలికలను పెంచి ఉన్నత చదువులు చెప్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. చదువుతోనే సమాజంలో గౌరవం, గుర్తింపు వస్తాయని ఎంత కష్టమైనా ఉన్నత చదువులు చదవాలని బాలికలకు సూచించారు. మహిళలు ఏ రంగంలో ఉన్న బాధ్యతలు మర్చిపోవద్దని, అవకాశాలు సద్వినియోగం చేసుకుంటూ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలన్నారు. ఇంటి పనులు, ఉద్యోగ విధులతో సమన్వయం చేసుకుంటూ ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలని పేర్కొన్నారు. ఉన్నత చదువులు, ఆర్థిక స్వేచ్ఛ మహిళల సొంతమైతే సాధికారత సాధ్యమవుతుందన్నారు. సీడబ్ల్యూసీ చైర్ పర్సన్ ధనలక్ష్మి మాట్లాడుతూ పిల్లలకు ఎలాంటి ప్రవర్తన నేర్పుతున్నామన్నది తల్లిదండ్రుల ఆధారపడి ఉంటుందన్నారు. మంచి, చెడు చెప్పి విచక్షణ కల్గిన పిల్లలుగా తీర్చిదిద్దాలన్నారు. రాష్ట్ర చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శోభారాణి మాట్లాడుతూ ఎవరు వస్తారని ఎదురు చూడకుండా మనకు మనం ఎదగాలన్నారు. బాలికల హక్కులు, మహిళల కోసం ప్రభుత్వం ప్రవేశపెడుతున్న చట్టాలను వివరించారు. ఈ సందర్భంగా కేకు కట్ చేసి కలెక్టర్ ను వివిధ శాఖల ఉన్నతాధికారులు సన్మానించారు. శ్రీనిధి రుణాల్లో పనితీరు కనబరిచినందుకు జమ్మికుంట, హుజురాబాద్ పట్టణ సమాఖ్య అధ్యక్షురాళ్లకు సర్టిఫికెట్, మెమోంటో అందించారు. ఈ సందర్భంగా బాలభవన్ చిన్నారులు, వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన కరాటే విన్యాసాలు, యోగ ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అనంతరం వివిధ శాఖలకు చెందిన మహిళా ఉద్యోగులను కలెక్టర్ సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సబిత, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి,జిల్లా అదనపు వైద్యాధికారి సుజాత, మెప్మా పిడి వేణుమాధవ్, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ స్వరూప రాణి, సీడీపీఓలు అధికారులు పాల్గొన్నారు.

# న్యూ హేమ నగర్ లో మహిళా దినోత్సవం



**బోడుప్పల్, మార్చి 8 (నిఘా న్యూస్):** బోడుప్పల్ న్యూ హేమానగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కమిటీ హాల్ లో 115వ అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళా దినోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ కార్పొరేటర్లు బొమ్మక్ సుగుణ, మహేశ్వర సాగర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం అనేది సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ విభాగాలలో మహిళల విజయాలను గుర్తించి గౌరవించడానికి ప్రపంచ వేడుక అని పేర్కొన్నారు. ఈ దినోత్సవం అనేక రంగాలలో మహిళల విజయాలను గుర్తించడానికి, సమానత్వం కోసం వాదించడానికి అంకితం చేయబడిందని అన్నారు. మహిళా దినోత్సవం పురస్కరించుకొని పారిశుధ్య సిబ్బందిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మన్నే రేవతి,ఈ.రేణుక.జి అరుణ, బి.దివ్య, డాక్టర్ రాజు, కె.రమాదేవి. కనక లక్ష్మి, అరుణ అంపారావు, టి.రజనీ. కె.విజయ లక్ష్మి, కె.గాయత్రి, పద్మ, కె.సరోజ, వెన్నెల, అనితా, కాలనీ అధ్యక్షులు రాజేష్ కట్కం, కోశాధికారి వీరన్న చారి, కన్వీనర్ డాక్టర్ రాజు, అడ్వయిజర్ చంద్ర మౌళి, కో- కొశాదికారి మోహన్ రావు, అడ్వకేట్ రఘురాం, జాన్సన్, మెక్డోల్ కాలనీ ప్రధాన కార్యదర్శి చిన్న మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ గురుపీఠంలో ప్రత్యేక పూజలు హెూమం



**శివంపేట, మార్చి 8 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా శివ్వంపేట మండలం గూడూరులోని శ్రీ గురుపీఠంలో గాయత్రి సహిత మన్యసూక్త దత్తహెూమం ఘనంగా జరిగింది. హెూమం అనంతరం వేదమంత్రాల నడుమ పూర్ణాహుతి నిర్వహించారు. విశ్వశాంతిని కాంక్షిస్తూ శ్రీగురుపీఠం చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపక చైర్మన్ శివకుమార్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు. ట్రస్టు సభ్యులు, భక్తులు పబ్బ రమేష్, మాజీ జడ్పీటీసీ మహేష్, శ్రీ గురుపీఠం ట్రస్ట్ మెంబర్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్,జిన్నారం శ్రీనివాస్ గౌడ్, ట్రస్ట్ సభ్యులు నోముల హనుమంతు ట్రస్ట్ సభ్యులు, శ్రీ గురుపీఠం ఇంచార్జి కొంతాన్ పల్లి సత్యనారాయణ. శ్రీ వజ్జ హనుమంత్,వజ్జ సాయికిరణ్ విశ్వశ్రీ లా చాంబర్స్ న్యాయవాదులు, సిబ్బంది లిఖిత, అంబిక లీగల్ ఇంచార్జ్,రాజేందర్ రెడ్డి ( చిన్న) కృష్ణవేణి అసిస్టెంట్) తదితరులు పాల్గొన్నారు. అందరి ఆరోగ్యం కోసమే సమాజంలోని సమస్త కుటుంబాలకు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, కలగాలని, మనశ్శాంతి లభించాలని ప్రత్యేక పూజలు యజ్ఞం చేస్తున్నామని శ్రీ గురుపీఠం ట్రస్టు చైర్మన్ జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్ తెలిపారు. దత్తాత్రేయుల వారు గురువులకే గురువులని, మనందరి పూజలు అందుకుంటున్న దేవుళ్లందరికీ గురువులే మార్గదర్శకులన్నారు. ఒక గురువును సేవిస్తే అందరి దేవతలను సేవించినట్టవుతుందన్నారు. భగవంతుని చివరి అవతారమే సాయినాథ అవతారం అని వివరించారు.

# ఉరుకులు పరుగుల జీవితంలో ఆరోగ్యం పదిలం

### మహిళా దినోత్సవం లో జిల్లా జడ్జి ప్రతిమ ఆకాంక్ష



**కరీంనగర్, మార్చ్ 8 (నిఘా న్యూస్):** ఉరుకుల పరుగుల జీవితంలో మహిళలు తప్పనిసరిగా వ్యాయామం చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రతిమ అన్నారు. కుటుంబ బాధ్యతలు, ఉద్యోగ విధులను నిర్వహిస్తూనే తమకంటూ సమయం కేటాయించుకోవాలన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని శనివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో రన్నర్స్, సైకిలిస్టుల అసోసియేషన్ ఆధ్వర్యంలో మూడు కిలోమీటర్లు వాకథాన్ కార్యక్రమం నిర్వహించారు. సుమారు 1,200 మంది మహిళలు, యువతులు చేనేత వస్త్రాలు ధరించి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్జి ప్రతిమ జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మహిళలు, యువతులు ఉత్సాహంగా పాల్గొని మూడు కిలోమీటర్లు నడిచారు. స్టేడియం నుంచి భగత్ సింగ్ చౌరస్తా మీదుగా ప్రతిమ మల్టీప్లెక్స్ వరకు వెళ్లి వరకు తిరిగి స్టేడియానికి వచ్చినవారికి మెడల్స్ అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సబిత, నగరపాలక డిప్యూటీ కమిషనర్ స్వరూపారాణి, రన్నర్ సైక్లిస్టుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మహేష్ పసుల, రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ నిధులను వినియోగించు కోవాలి

### ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



**గన్నేరువరం, మార్చి 8 (నిఘా న్యూస్):** గన్నేరువరం మండల అభివృద్ధి పనులకు ఉపాధి హామీ పథకం విడుదలైన నిధుల పనులను ఈనెల 25లోపు పూర్తి చేయాలని లక్ష్యంతో పనిచేయాలని కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. విడుదలైన నిధులను ఉపయోగించుకొని, మండల అభివృద్ధికి పాటు పడతామని జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొమ్మెర రవీందర్ రెడ్డి మండల కాంగ్రెస్ నాయకులు తెలిపారు.

## రహదారిపై కంకర వేసి చేతులు ముడుచుకున్న కాంట్రాక్టర్

### రోడ్డు నిర్మాణ పనులు వేగవంతం చేయాలని గ్రామస్తుల నిరసన



**గన్నేరువరం, మార్చి 8 (నిఘా న్యూస్):** గన్నేరువరం మండలం గొనుకుల కొండాపూర్ గ్రామ ప్రజలు త్రివ ఇబ్బంది పడుతున్నామని, డబుల్ రోడ్డు సాంక్షన్ అయినప్పటికీ దానివలన అనేక సమస్యలు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుపైన కంకర వేసి రెండు నెలలు అవుతున్న ఎలాంటి పనులు జరగడం లేదు పొద్దున లేచినప్పటి నుండి మండల కేంద్రానికి వెళ్లాలంటే తీవ్ర ఇబ్బంది పడుతున్నాం. ఈ రోడ్డు మార్గం గుండా స్కూల్, కాలేజీకి వెళ్లే పిల్లలకు ఈ రోడ్డు మార్గం గుండా వెళ్లాలంటే దుమ్ము ధూళి కళ్ళలోకి చేరి యాక్సిడెంట్లు అవుతున్నాయి. అందువలన తక్షణమే రోడ్డు పనులు వేగవంతం చేయాలని కాంట్రాక్టర్‌ను కోరారు. కనీసం రోడ్డుపైన వాటర్ పోస్తే బాగుంటదని కాంట్రాక్టర్‌ను కోరారు.

## ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన మహేష్



**రాజన్నసిరిసిల్ల, మార్చి 8 (నిఘా న్యూస్):** చట్ట పరిధిలో ప్రజల సమస్యలను పరిష్కారం చేస్తూ ప్రజల భద్రత, రక్షణే ప్రధాన లక్ష్యమని జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన గిటే మహేష్ బాబాసాహెబ్ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జిల్లా ఎస్పీగా నియమించబడిన గిటే మహేష్ బాబాసాహెబ్ జిల్లా పోలీస్ కార్యాలయంలో అఖిల్ మహాజన్ నుండి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ అధికారులు ఎస్పీ మర్యాదపూర్వకంగా కలుసుకోని పుష్పగుచ్చాలు ఇచ్చి అభినందనలు తెలిపారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ. జిల్లా పరిధిలోని సామ్యాన్యుడిని దృష్టిలో పెట్టికోని వారికి భరోసా కలిగించే విధంగా పోలీసింగ్ వుంటుందని, శాంతి భద్రతల విషయంలోను కఠినంగా వుంటామని, ఎవరైన శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని, కఠిన చర్యలు తప్పావని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని అన్నారు.

## మహిళలు పురుషులతో సమానంగా పోటీపడాలి

### చిలుకా నగర్ కార్పొరేటర్ గీత




**చిలుకానగర్, మార్చ్ 8 (నిఘా న్యూస్):** చిల్కానగర్ డివిజన్లోని బ్యాంక్ కాలనీలో చైల్డ్ వికాస్ ఫౌండేషన్ ఎన్జీవో ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ గీత పాల్గొన్నారు. అనంతరం మహిళా దినోత్సవ సందర్భంగా కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మహిళా సాధికారతతో నే ఏ రాష్ట్రమైనా దేశమైనా అభివృద్ధి చెందుతుందని మహిళలు పురుషులతో పోటీ పడుతూ అన్ని రంగాల్లో ముందుకు సాగాలని పేర్కొన్నారు. జిహెచ్ఎంసి కార్పొరేషన్ లో 78 మంది కార్పొరేటర్లు మహిళలే ఉన్నారని, 14 మంది అడిషనల్ కమిషనర్లుగా మహిళలే ఉన్నారని, జిహెచ్ఎంసి పారిశుధ్య కార్మికుల్లో 18వేల మంది పైగా మహిళలే ఉన్నారని గుర్తు చేశారు. అనంతరం ఎన్జీవోలో పనిచేసే మహిళలకు శాలువాతో సత్కరించి మహిళలకు బహుమతులు అందజేశారు.

## అభయాంజనేయ దేవస్థానానికి వాటర్ కూలర్ బహుకరణ

**కరీంనగర్, మార్చి 8 (నిఘా న్యూస్):** లక్ష్మీ నగర్ అభయాంజ నేయ దేవస్థానానికి భక్తులకు తాగునీటి కొరకు వాటర్ కూల్ ఫ్రీజర్ కొంజర్ల నవీన్ కుమార్, స్వప్న వివాహ వార్షికోత్సవం సందర్భంగా సుమారు 25వేల రూపాయల వాటర్ కూలర్, ఫ్రీజర్‌ను అభయాంజనేయ దేవాలయానికి బహుకరించారు. ఇట్టి కార్యక్రమంలో దేవాలయం అధ్యక్షులు ఆడెపు కమలాకర్, ముఖ్య అతిథిగా లయన్స్ ఇంటర్నేషనల్ డిస్టిక్320 జి.గవర్నర్ నడిపల్లి వెంకటేశ్వరరావు, వేద బ్రాహ్మణులతో పూజలు చేయించి భక్తులకు నీటి సౌకర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో డిసిఎస్ శ్రీనివాసరావు, వినయ్, ఎలగందుల మునీందర్, చింతల కిషన్ పటేల్, కాముని తిరుమలేష్, అనిల్, మల్లేష్,జి వేణుగోపాల్, బి.లక్ష్మణ్, ఆర్.రాధాకృష్ణ, తిరుపతి, సత్యనారాయణ, ఈ రవి, ప్రసాద్ రావు, సత్యనారాయణ రావు, రాజేశ్వరరావు, క్లబ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మహిళలు అన్ని రంగాల్లో ప్రతిభ చాటాలి

### పెబ్బేరు మార్కెట్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి



**పెబ్బేరు, మార్చి 8 (నిఘా న్యూస్):** పెబ్బేరు మండల వ్యాప్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పార్టీల వారు వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలను ఘనంగా సన్మానించారు. మహిళలు అన్ని రంగాల్లో ప్రతిభ చాటాలని, మహిళలు ఉన్నత చదువులు చదివి, అన్ని రంగాల్లో రాణించాలని మార్కెట్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ మహిళా సంఘం నాయకులను ఘనంగా సన్మానించారు. అలాగే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని సుభాష్ చంద్రబోస్ చౌరస్తాలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎద్దుల కరుణశ్రీ ఆధ్వర్యంలో మహిళలను సన్మానించారు.

## సమాజంలో మహిళల పాత్ర అమూల్యమైనది

### జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



**పెబ్బేరు, మార్చి 8 (నిఘా న్యూస్):** సమాజంలో మహిళల పాత్ర అత్యంత అమూల్య మైనదనీ జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. వనపర్తి విశ్వకర్మ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమానికి శనివారం జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ముఖ్య అతిథిగా పాల్గొని ముందుగా మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పురాణ చారిత్రక కాలలలో మహిళలు తమ సంతానాన్ని రాజనీతిజ్ఞులుగా, మహాయోధులుగా తీర్చిదిద్దిన విధానాన్ని వివరించారు. నేడు తల్లిదండ్రులు పిల్లల్ని గారాబం చేస్తూ చెడు అలవాట్లకు కారకులవుతున్న విషయాన్ని ఆయన గుర్తుకు చేశారు. పిల్లల్ని మంచి సంస్కారవంతులుగా తయారుచేయాల్సిన బాధ్యత ప్రధానంగా తల్లులపైనే ఉందని ఎస్పీ పేర్కొన్నారు. అరవై మందికి పైగా మహిళలను ఎస్పీ రావుల గిరిధర్ శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు తిరుపతయ్య, యాదగిరి, బ్రహ్మచారి, బైరోజు చంద్ర శేఖర్, సూర్యనారాయణ, గణేష్, నరసింహ, భాస్కర్, రవి, గిరిరాజాచారి, గోపి, మాజీ కౌన్సిలర్స్ అలివేలమ్మ, జ్యోతి, కల్పన, సుకన్య, సువర్ణదేవి, సుజాత, శారద తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌లో 82కేసుల పరిష్కారం

### పాకాల జూనియర్ సివిల్ కోర్టు జడ్జి శ్రీనివాస్



**చంద్రగిరి, మార్చి 8(నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం పాకాల జూనియర్ సివిల్ కోర్టులో నేషనల్ లోక్ అదాలత్ ను జూనియర్ సివిల్ కోర్టు జడ్జి శ్రీనివాస్ శనివారం నిర్వహించారు. నేషనల్ లోక్ అదాలత్‌లో సివిల్, క్రిమినల్, పెట్టి కేసులకు సంబంధించి 82 కేసులు పరిష్కారమయ్యాయి. వీటి ద్వారా 11లక్షల 12వేల రూపాయలు వచ్చిందని పేర్కొన్నారు. ప్రత్యేకించి క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, ప్రీలిటిగేషన్ కేసులు, ప్రాపర్టీ టాక్స్, బిల్డింగ్ ప్లాన్స్, కుటుంబ తగాదాలు, పది లీటర్ల లోపు నాటుసారా కేసులు తదితర కేసులను ఇరుపక్షాల రాజీపూర్వక అంగీకారంతో పరిష్కరించు కోవచ్చని సూచించారు. కక్షిదారులు కూడా నేషనల్ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయ వాదులు గౌరీ శంకర్ రాజు, సలీం, రెడ్డప్ప నాయుడు, చంద్రమోహన్, కోర్టు సిబ్బంది మధు, మీన, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య మేళాను సద్వినియోగం చేసుకోవాలి

### ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రావుఫ్




**హైదరాబాద్, మార్చి 8 (నిఘా న్యూస్):** నగరంలోని అమీర్ పేట్ సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి నెల రెండవ శనివారం నిర్వహించే ఆరోగ్యమేళా కార్యక్రమానికి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రావుఫ్, ఆర్.ఎం.ఓ డాక్టర్ వినాయక్ వెల్లడించారు. నేషనల్ హెల్త్ మిషన్ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ కమిషనర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ, వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ సూచనల మేరకు ఆరోగ్య మేళా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వివరించారు. రెండవ శనివారమును పురస్కరించుకొని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రావుఫ్, ఆర్. ఎం. ఓ డాక్టర్ వినాయక్ ఆధ్వర్యంలో ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ సునీత, డాక్టర్ సుప్రియ, జనరల్ సర్జన్ డాక్టర్ జావీద్, డాక్టర్ అర్చన, పాథలాజిస్ట్ డాక్టర్ టి.శ్వేత జనరల్ మెడిసిన్ డాక్టర్ దేవి ప్రసాద్, డాక్టర్ స్పందన, శిశు వైద్య నిపుణులు డాక్టర్ నాగరాజు, డాక్టర్ మహేష్ కుమార్ ఆరోగ్య మేళ నిర్వహించారు.

## వరంగల్ కమిషనరేట్‌లో మహిళా దినోత్సవ వేడుకలు

**వరంగల్, మార్చి 8 (నిఘా న్యూస్):** ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా మహిళా దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈ వేడుకల్లో వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు పరిపాలన విభాగం మహిళా అధికారులతో కలిసి కేక్ కట్ చేశారు. మహిళా పోలీస్ అధికారులకు శుభాకాంక్షలు తెలియజేశారు.




# అత్యాధునిక సాంకేతికతతో...

# వోల్వో సిఈ ఎక్స్ కవేటర్ ప్రారంభం

- కాలుష్య రహితంగా భవన నిర్మాణాలు కూల్చివేసే యంత్రం
- వోల్వో సిఈ ఈసి380డిఎల్ హై రీచ్ ఎక్స్ కవేటర్ తో
- దూలపల్లిలో అగ్నిప్రమాదానికి గురైన భవనం కూల్చివేత
- యునైటెడ్ సా సర్వీసెస్ కు వోల్వో హై రీచ్ ఎక్స్ కవేటర్ అందజేత
- ముఖ్య అతిథిగా పాల్గొన్న వోల్వో సిఈ ఎండి డిమిట్రోవ్ కృష్ణన్



**కుత్బుల్లాపూర్, మార్చి 8 (నిఘా న్యూస్):** శిథిలావస్థలో ఉన్న భవన నిర్మాణాలను ఎలాంటి దుమ్ము దూళి లేకుండా కాలుష్య రహితంగా కూల్చివేసేందుకు అత్యాధునిక టెక్నాలజీతో వోల్వో కంస్ట్రక్షన్ ఎక్విప్మెంట్ (వోల్వో సిఈ) రూపొందించిన హై రీచ్ డెమోలిషన్ ఎక్స్కవేటర్ ఈసిటిబిఓడిఎల్ యుహెచ్ఆర్‌ను హైదరాబాద్‌లోని జీడిమెట్లలో యునైటెడ్ సా సర్వీసెస్ (యుఎస్ఎస్)కి అందజేయడం అభినందనీయమని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డిమిట్రోవ్ కృష్ణన్ తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల పారిశ్రామిక వాడలోని దూలపల్లిలో రెండు నెలల క్రితం అగ్ని ప్రమాదానికి గురైన భవనాన్ని వోల్వో సిఈ ప్రతినిధులు అత్యంత అధునాతనమైన హై-రీచ్ యంత్రంతో కూల్చివేశారు. ఈ కార్యక్రమంలో వోల్వో కన్స్ట్రక్షన్ ఎక్విప్మెంట్ ఇండియా, సౌత్ అండ్ వెస్ట్ మార్కెట్ ఏరియా హెడ్ సాను జార్జ్, యునైటెడ్ సా సర్వీసెస్ ప్రతినిధి ఎస్ఎన్ వినోద్ కుమార్, ఇండియన్ డెమోలిషన్ అసోసియేషన్ (ఐడిఎ) వ్యవస్థాపక చైర్మన్ మోహన్ రామనాథన్, ప్రముఖ కన్సల్టెంట్ జాకీ అహ్మద్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వోల్వో కన్స్ట్రక్షన్ ఎక్విప్మెంట్ (సిఈ) ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ డిమిట్రోవ్ కృష్ణన్ మాట్లాడుతూ.. ఈసి380డిఐ యుహెచ్ఆర్ హై రీచ్ డెమోలిషన్ ఎక్స్ కవేటర్ తో కూల్చివేతల పరిశ్రమలో భద్రత, సామర్థ్యం కోసం కొత్త ప్రమాణాలను నెలకొల్పుతోందన్నారు. గత ఏడాది చెన్నైలో విజయవంతంగా నిర్వహించిన తర్వాత తాజా హై రీచ్ డెమోలిషన్ మెషీన్ ను హైదరాబాద్ కు పరిచయం చేయడం పట్ల మేము గర్విస్తున్నామని తెలిపారు. ఇది మెరుగైన నియంత్రణ, పర్యావరణంపై తక్కువ ప్రభావాన్ని సవాళ్లతో కూడిన కూల్చివేతల ప్రాజెక్టులలో ఎక్కువ కచ్చితత్వాన్ని అందిస్తుందన్నారు. ప్రతి అడుగులోనూ భద్రతకు ప్రాధాన్యత ఇస్తూనే, ఆధునిక కూల్చివేత పెరుగుతున్న డిమాండ్లను తీర్చడానికి వ్యాపారాలను శక్తివంతం చేసే పరిష్కారాలను అందించేందుకు వోల్వో సిఈ అంకితభావంతో ఉందని వివరించారు.
అనంతరం ఇండియన్ డెమోలిషన్ అసోసియేషన్ (ఐడిఎ) వ్యవస్థాపక చైర్మన్ మోహన్ రామనాథన్ మాట్లాడుతూ.. హై రీచ్ డెమోలిషన్ ఎక్స్ కవేటర్లను స్వీకరించడం పరిశ్రమకు ఒక ముఖ్యమైన ముందడుగని తెలిపారు. ఇండియన్ డెమోలిషన్ అసోసియేషన్ లో భాగంగా, పరిశ్రమలో భద్రత, స్థిరత్వం అత్యున్నత ప్రమాణాల అనువర్తనాన్ని ప్రోత్సహించేందుకు కట్టుబడి ఉన్నాను అన్నారు. వోల్వో ఈసి 380 డిఎల్ యుహెచ్ఆర్ అధిక సామర్థ్యం, భద్రతను, ముఖ్యంగా ఖచ్చితత్వం కీలకమైన పట్టణ వాతావరణాలలో నిర్ధారిస్తుందన్నారు. సురక్షితమైన, మరింత స్థిరమైన భవిష్యత్తు కోసం అటువంటి వినూత్న యంత్రాలను స్వీకరించడం చాలా అవసరం అని వివరించారు. యునైటెడ్ సర్వీసెస్ ప్రతినిధి ఎస్ఎన్ వినోద్ కుమార్ మాట్లాడుతూ ఈ తాజా ప్రాజెక్ట్ కోసం హై-రీచ్ డెమోలిషన్ ఎక్స్ కవేటర్ వినియోగించేందుకు వోల్వో సిఈతో భాగస్వామ్యం చేసుకున్నందుకు మేము సంతోషిస్తున్నామని తెలిపారు. ఈ యంత్రం అధునాతన సాంకేతికత, భద్రతా లక్షణాలు పరిసర పర్యావరణంపై తక్కువ ప్రభావంతో సంక్లిష్ట కూల్చివేతలను అమలు చేసేందుకు తోడ్పడుతాయని, భారతదేశంలో నియంత్రిత కూల్చివేతలకు ఎంతగానో దోహదం చేస్తాయని తెలిపారు.

## మ్మ సేవా సమితి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

- ముఖ్య అతిథులుగా డిఎం హెచ్ ఓ డాక్టర్ విజయలక్ష్మి
- ఆశా కార్మికులకు చీరలు బహుకరణ



**షాద్‌నగర్, మార్చ్ 8(నిఘా న్యూస్):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా షాద్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ హాస్పిటల్ లో కమ్మ మహిళా సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా పాల్గొన్న డీఎంఎచ్ఓ డాక్టర్ విజయ లక్ష్మి, ప్రముఖ సామాజిక , పౌల్ట్రీ పారిశ్రామిక వేత్త పాతూరి వెంకట్రావు, కార్మిక నేత పినపాక ప్రభాకర్, హెల్త్ ఏడ్యుకేటర్ శ్రీనివాసులు, డాక్టర్లు శ్వేత, ప్రవీణ,స్వప్న లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కమ్మ మహిళ సేవా సమితి సభ్యురాలు అంజలి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయ లక్ష్మి మాట్లాడుతూ నేడు మహిళలు వారి కాళ్ల మీద నిలబడి పురుషులతో సమానంగా ముందుకు పోవాలని కోరారు. కొవిడ్ సమయంలో ఆశాలు ఎంతో శ్రమ పడ్డారని ఈ రోజు కమ్మ మహిళా సేవా సమితి వాళ్ళు ఆశాలను సన్మానించి చీరలు బహుకరించటం ఆనందదాయకం అని కొనియాడారు.

పాతూరి వెంకట్రావు మాట్లాడుతూ సమాజ సేవ కోసమే మా ఈ సంఘాలను ఏర్పాటు చేసుకొని అన్నీ వర్గాలకు చేతనైన సహాయం చేతున్నామని, గత సంవత్సరం కమ్మ మహిళా సేవా సమితి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులకు చీరలు భౌకరించి, నేడు ఆశాలకు భౌకరించటం అంటే శ్రామిక మహిళలను గౌరవించుకుని వారి గొప్ప తన్నాని చాటుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కమ్మ మహిళా సేవా సమితి సభ్యులు పాతూరి హైమావతి, పినపాక మంగా దేవి, పాతూరి ఇంద్రాదేవీ, నువ్వుల రమాదేవి, అంజలి, పాతూరి అనురాధ, స్వప్న, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాసులు, డాక్టర్ శ్వేతా, డాక్టర్ ప్రవీణ, డాక్టర్ స్వప్న, కమ్మ సేవా సమితి నాయకులు జొన్నల గడ్డ శ్రీను, శేషు, సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు




**నిజాంపేట్, మార్చ్ 8 (నిఘా న్యూస్):** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్టేట్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ సంగారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సయ్యద్ సాబేర్ అలీ శ్రీనివాస రాథోడ్ లు మాట్లాడుతూ సమాజంలో సగభాగమైన మహిళా మూర్తులు అన్ని రంగాల్లో రాణిస్తూ ముందుకెళ్తున్నారని కొనియాడారు. ఇంకా సమాజంలో దాగున్న కొన్ని స్త్రీవాద రుగ్మతల్ని తొలగించడానికి కృషి చేయాలని కోరారు. ఈనాటి బాలికలే రేపటి మహిళలు, ఆ మహిళలను పరిపూర్ణమైన మహిళలుగా తీర్చిదిద్దే శిల్పులు మహిళా ఉపాధ్యాయులని కొనియాడారు.

మార్చి 8న మహిళా సాధికారతకు మద్దతు ఇస్తూ ప్రతి సంవత్సరం వేడుకలు చేస్తున్నారని, ప్రపంచ వ్యాప్తంగా మహిళల హక్కులు, సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ సాధికారతపై అవగాహన కల్పించడమే దీని లక్ష్యమని వారన్నారు. ఈ ప్రపంచ కార్యాచరణ దినోత్సవాన్ని గుర్తించడానికి అనేక మార్గాలు ఉన్నాయని చెప్పారు.

కార్యక్రమంలో ఎస్టియు జిల్లా మహిళా నాయకురాలు భారతి, ఝాన్సీ మాట్లాడుతూ మహిళా సాధికారతకై ప్రపంచ వ్యాప్తంగా చేపడుతున్న సదస్సులు, సమావేశాలలో భాగంగా ప్రతి సంవత్సరం ఎస్టీయూ సంఘం ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయులను ఆహ్వానిస్తూ సగర్వంగా గౌరవిస్తూ సన్మానం చేస్తూ ఉండడం మా అందరి అదృష్టమని అన్నారు. ఈ సందర్భంగా మహిళ ఉపాధ్యాయులు అరుణ, జ్యోతి, విజయలక్ష్మి, ఝాన్సీ, భారతి, స్వరూప రాణి, కవిత, ఉమాదేవి, శోభారాణి, నళిని, ప్రియాంక,సుగుణ,మంజుల తదితరులను శాలువా, సంఘ డైరీ, జీవో ల కాపీలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సయ్యద్ సాబేర్ అలీ, శ్రీనివాస్ రాథోడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేష్ కుమార్, జిల్లా ఆర్థిక కార్యదర్శి రమణకుమార్, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు ప్రతాపరెడ్డి, మాజీ ఆర్థిక కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐ లక్ష్మీ భార్గవిని సన్మానించిన కాంగ్రెస్ నేతలు



**మధిర, మార్చి 8(నిఘా న్యూస్):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని శనివారం మధిర రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ లక్ష్మీ భార్గవిని కాంగ్రెస్ పార్టీ బృందం ఎస్ఐకి పూల బొకే అందించి శాలువతో ఘనంగా సత్కరించి ఎస్ఐకి మహిళా సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ మాట్లాడుతూ పోలీస్ శాఖలో మహిళా సిబ్బంది సేవలు అద్భుతంగా ఉన్నాయని అన్నారు. ముఖ్యంగా ఫ్యామిలీ కేసుల్లో కౌన్సెలింగ్ చేసి భార్యాభర్తలను ఒక్కటి చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరు సత్యనారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నిడమానూరు వంశీకృష్ణ,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అద్దంకి రవికుమార్,బాణావత్ రమణా నాయక్,మండల ఐఎన్టియుసి అధ్యక్షులు కోరంపల్లి చంటి, రావిరాల సత్యనారాయణ,సాకే దుర్గా తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా అష్టాదశ చండి మహోత్సవం

**నిజాంపేట్, మార్చ్ 8 (నిఘా న్యూస్):** నిజాంపేట్ మండలం బల్కం చల్క తాండ భక్తి ధామం గ్రామంలో గల జగన్మాత శ్రీ విశ్వపాలిని జ్వాలాముఖి భవాని సమేత సేవాలాల్ మహా మందిరంలో (18)వ అష్టాదశ చండి మహోత్సవం ఘనంగా జరిగినది ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ప్రముఖ వాస్తు జ్యోతిష పండితులు బ్రహ్మశ్రీ వక్కంతం చంద్రమౌళీశ్వర శర్మ ఆధ్వర్యంలో జరిగినది అని ఆలయ ధర్మకర్త మూడు లలితా కిషన్ నాయక్ డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ తెలిపినారు. ఇట్టి భగత్ కార్యక్రమం ప్రతినెల రెండవ శనివారం జరుగుతున్నదని తెలిపారు. ఇట్టి కార్యక్రమాన్ని ప్రధానార్చకులు అయిన మలమంచి మనోజ్ కుమార్ బృందం అంగరంగ వైభవంగా జరిగినది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



# తిరుపతిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

### ఘనంగా నిర్వహించిన జిల్లా యంత్రాంగం




**తిరుపతి, మార్చి 8 (నిఘా న్యూస్):** మహిళలు అన్ని రంగాల్లో ఆర్థిక పురోగతి సాధించేలా ప్రభుత్వం తోడ్పాటు అందిస్తోందని, మహిళలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. శనివారం స్థానిక తిరుపతి పట్టణం లోని కచ్చప్పి ఆడిటోరియంలో జిల్లా యంత్రాంగం ఘనంగా నిర్వహించిన అంతర్జాతీయ మహిళాదినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ డా.ఎస్.వేంకటేశ్వర్ పాల్గొని మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం మహిళల అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలు, మరియు ప్రవేశపెడుతున్న పథకాలు అందరికీ తెలిసేలా రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని నేడు జిల్లాలో అట్టహాసంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. దేశ చరిత్రలోనే కాకుండా ప్రపంచ చరిత్రలోనే డ్వాక్రా సంఘాలు అతి పెద్ద నెట్ వర్క్ గా రూపుదిద్దుకొని ప్రపంచ దేశాలు సైతం దీనిని అవలంబించేలా పలు దేశాలు మన దేశం వైపు చూసేలా మన రాష్ట్ర ప్రభుత్వం చేసిన%శీ%దుకు గర్వకారణంగా ఉందని అన్నారు. జిల్లాలో అన్ని రకాల వయస్సు గల మహిళలకు 60 శాతం పెన్షన్ పంపిణీ అందిస్తున్నారని, బ్యాంకు లింకేజి, స్త్రీనిధి ద్వారా అధిక సంఖ్యలో బ్యాంకు రుణాలను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. బాల్య వివాహాలు జరుగుతున్నట్లుగా తమ దృష్టికి వస్తే అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. చట్టసభల్లో, పలు రంగాల్లో మహిళలకు ప్రత్యేక రిజర్వేషన్లను ప్రభుత్వం కల్పిస్తున్నదని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని ముందుకు వెళ్లాలని సూచించారు. జిల్లాలో ఇటీవల పరిశీలిస్తే కొన్ని పరిశ్రమలలో, సాంకేతిక పరిజ్ఞాన రంగంలో పనితనంలో మగవారి కంటే ఆడవారే అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తున్నారని తెలిపారు. ఇది ఒక మంచి శుభపరిణామం అని అన్ని రంగాలలో మహిళలు అవకాశాలు అందిపుచ్చుకుని అభివృద్ధి చెందాలని తెలిపారు. తిరుపతి సభ్యులు ఆరని శ్రీనివాసులు మాట్లాడుతూ నేడు మహిళా ఔన్నత్యాన్ని పెంపొందించేలా ప్రపంచవ్యాప్తంగా మహిళా దినోత్సవ జరుపుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు.ప్రతి మహిళలు కూడా నేడు సామాజికంగా, ఆర్థికంగా ఎదగడానికి అన్ని రంగాలలో ముందున్నారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో 50శాతం రిజర్వేషన్లు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్నాయని, రాష్ట్రంలో కూడా మహిళలు చట్టసభల్లో వివిధ రంగాలలో రాణించేలా గౌరవ ముఖ్యమంత్రివర్యులు,ఉప ముఖ్యమంత్రి వర్యులు తగు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. గతంతో పోలిస్తే మహిళలకు పురుషులతో సమానంగా సమాన హక్కులు కల్పించడం జరుగుతున్నదని తెలిపారు. నేడు ఈ కార్యక్రమంలో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉందని, మహిళలందరూ వారి అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న పలు పథకాలను కార్యక్రమాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట ఆర్డిఓ కిరణ్మయి , అడిషనల్ ఎస్పీ లా అండ్ ఆర్డర్ రవి మనోహర్ ఆచారి, డి.ఎస్.పి శ్రీలత,మాజీ ఎం.ఎల్. ఏ సుగుణమ్మ, ఐసిడిఎస్ పిడి వసంత బాయి,డి ఆర్‌డిఎపిడి శోభన్ బాబు, మహిళా సంఘాలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## అశ్వారావుపేటలో ఘనంగా మహిళా దినోత్సవం

**అశ్వారావుపేట, మార్చ్ 8 (నిఘా న్యూస్):** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని అశ్వారావుపేట ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ మహిళలందరికీ అంతర్జాతీయ మహిళాదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకలను ఉద్దేశించి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళాదినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాలు వేడుకలకు మాత్రమే పరిమితం కాదని మహిళల హక్కులను గుర్తిస్తూ వారు సాధించిన విజయాలను తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి పొదిలి జ్యోతి, అశ్వరావుపేట మండల మహిళా అధ్యక్షురాలు శిరీష, బి బ్లాక్ అధ్యక్షురాలు సున్నం లక్ష్మి, చంద్రుగొండ మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు బూరుగుపల్లి పద్మశ్రీ పాల్గొన్నారు.

## దైవ చింతనతో ఆరోగ్యం ప్రశాంతత

### కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి



**రాజేంద్రనగర్, మార్చి 8(నిఘా న్యూస్):** ప్రతి ఒక్కరు దైవ చింతన అవలంబించుకోవాలని మైలారదేవపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శంషాబాద్ మండలం రామంజపూర్ గ్రామంలో శ్రీబాలాజీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాలు కన్నుల పండువగా జరిగాయి. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి శంషాబాద్ మండలం మున్సిపాలిటీలోని నాయకులుతో కలిసి బ్రహ్మోత్సవం కళ్యాణం కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. ఈ మేరకు వేద పండితులు స్వామి వారి ఆశీర్వాచనాలు ఇచ్చి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ దేవాలయాల సందర్శనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. వెంకటేశ్వర స్వామి కృప కటాక్షాలు గ్రామ ప్రజలందరికీ ఉండాలని స్వామి వారిని కోరుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ముఖ్య నాయకులు ప్రేమ్ రాజు,ప్రభాకర్, కోలాన్ ప్రదీప్, సాయి కోలాన్, జగ్జీవన్, బాతుకు సీను, వంశీయాదవ్, దేవాలయ కమిటి చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, శ్రీశైలం, నాగేష్, మహేష్ కుమార్, రాజేందర్, మల్లేష్, స్థానిక నాయకులు భక్తులు పాల్గొనడం జరిగింది.

## పొంగులేటి క్యాంపు కార్యాలయంలో మహిళా దినోత్సవం

### కేక్ కట్ చేసిన తుంబూరు దయాకర్ రెడ్డి, విజయ దంపతులు

### వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలకు ఘన సన్మానం




**ఖమ్మం, మార్చి 8(నిఘా న్యూస్):** మహిళలు ప్రతి అంశంలోనూ స్వతంత్రంగా ఆత్మ విశ్వాసంతో ముందడుగు వేస్తూ ముందుకు సాగాలని,ఇంటా బయట అన్నింటా జగమంతా మగువే కీలకమని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకురాలు కొంగర జ్యోతిర్మయి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో ఖమ్మం,పాలేరు నియోజకవర్గాలకు చెందిన వివిధ వర్గాల మహిళామణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన దయాకర్ రెడ్డి విజయ దంపతులు కేక్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వివిధ రంగాల్లో రాణిస్తూ సమాజ సేవకు తన వంతు పాటుపడుతున్న మహిళలను ఓబీసీ మహిళా వైస్ చైర్మన్ హారిక నాయుడు, ఇతర మహిళలు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కర్లపూడి భద్రకాళి, జ్యోతి, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ సరోజిని, కాంగ్రెస్ పార్టీ నాయకురాళ్లు దామా స్వరూప, కీసర పద్మజా రెడ్డి, శ్రీకళా రెడ్డి, తాళ్లూరి జ్యోతి, అమ్మ ఆశ్రమ నిర్వాహకురాలు మంజుల, పంచాయతీ సెక్రటరీ రాధా రాణి, తిరుపతమ్మ, రమాదేవి, ఇటికాల లత, రుడావత్ రమాదేవి, మాజీ సర్పంచ్ మౌనిక, శ్రావణి, సమీరా తదితరులు పాల్గొన్నారు.

## మహిళా కార్మికులను సన్మానించిన మాజీ సర్పంచ్ మమత

**ఘట్‌కేసర్, మార్చి 8 (నిఘా న్యూస్):** మహిళా కార్మికులను ఘనంగా సన్మానించిన మాజీ సర్పంచ్ వేముల మమత గౌడ్. ఘట్ కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని ఘనపూర్ గ్రామం మాజీ సర్పంచి వేముల మమతా గౌడ్ ఆధ్వర్యంలో వారి నివాసంలో మహిళ కార్మికులను ఆహ్వానించి వారికి షాలువ కప్పి ఘనంగా సన్మానం చేసి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈరోజు ప్రజలకు మీరు చేస్తున్న సేవలను గుర్తింపు స్థాయికి వచ్చాయని ఆమె పేర్కొన్నారు. మహిళలంతా ఏకమై పోరాటం చేస్తూ హక్కులను సాధించుకున్న రోజు ఈ రోజని ఆమె గుర్తుచేశారు. అదేవిధంగా ప్రతి మగవాడి విజయ మేక ఒక మహిళ ఉంటుందని అమ్మాయిలలో తల్లి అక్క చెల్లి భార్య ఉంటారని వారందరినీ ప్రతి ఒక్కరు గౌరవించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గం నాయకుడు వేముల మహేష్ గౌడ్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## తాడిపత్రిలో మహిళా దినోత్సవ వేడుకలు



**తాడిపత్రి, మార్చి 8 (నిఘా న్యూస్):** తాడిపత్రి పట్టణంలోని నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ సంస్థ ప్రాంతీయ కార్యాలయంలో ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలను శనివారం వైభవంగా నిర్వహించారు. ప్రపంచ మహిళా దినోత్సవ సందర్భంగా ఎన్‌హెచ్‌ఆర్‌సి సంస్థ జిల్లా మహిళా సెల్ చైర్మన్‌గా విధులు నిర్వహిస్తున్న ఉమామహేశ్వరిని, హ్యూమన్ రైట్స్ గౌరవాధ్యక్షులు నరసింహులు సతీమణి సుశీలమ్మ కు నేషనల్ హ్యూమన్ రైట్స్ చైర్మన్ ఆర్కే కంబగిరి స్వామి ఆధ్వర్యంలో వారు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కంబగిరి స్వామి మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరు మహిళలను గౌరవించి వారి అభివృద్ధికి తోడ్పాటును అందించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎడ్యుకేషన్ సెల్ చైర్మన్ రమణయ్య, గౌరవ అధ్యక్షులు నరసింహులు, తెలియ చార్జీ జర్నలిస్టు సెల్ రాయలసీమ జిల్లాల మెంబర్ రామ్మోహన్ రెడ్డి, కడప జిల్లా బీసీ సెల్ చైర్మన్ విజయ్, మెంబర్స్ వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో భారీ డప్పు ప్రదర్శన

### ఎమ్మార్పీఎస్ నేతలు వెంకటేశ్వరరావు మాదిగ, సునీల్ మాదిగ




**మధిర, మార్చి 8(నిఘా న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన రిజర్వేషన్ల బిల్లుతో మాదిగలకు తీరని అన్యాయం జరుగుతుందని ఎమ్మార్పీఎస్ ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జి ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ ఆరోపించారు. శనివారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల నాయకుల ఆధ్వర్యంలో డప్పుల ప్రదర్శన నిర్వహించారు.వైయస్సార్ సర్కిల్ నుండి ప్రారంభమైన ప్రదర్శన అంబేద్కర్ సర్కిల్ వరకు సాగింది. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఏపూరి వెంకటేశ్వరరావు, మాదిగ కూరపాటి సునీల్ మాదిగ మాట్లాడుతూ తెలంగాణలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు జనాభా ప్రతిపాదికన ఇవ్వవలసిన రిజర్వేషన్లలో అన్యాయం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కూరపాటి ప్రభాకర్ మాదిగ, ఎంఎస్పి జిల్లా నాయకులు కనకపుడి శ్రీను మాదిగ, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఊటుకూరు రత్నాకర్ మాదిగ, రాష్ట్ర నాయకులు చిలక నాగరాజు మాదిగ, ఎమ్మెస్పీ నియోజకవర్గ నాయకులు కోట హనుమంతరావు మాదిగ, ఎన్టీఆర్ జిల్లా నాయకులు మంద పిచ్చయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కొండూరు రాజేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మధిర మండల అధ్యక్షులు మేకల రాజా మాదిగ, ఎంఎస్ ఎఫ్ మండల అధ్యక్షులు వేల్పుల పవన్ కళ్యాణ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# మహిళ హక్కుల కోసం ఉద్యమించాలి

### ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ




**వలిగొండ, మార్చి 8(నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుక కాదని మహిళ హక్కుల కోసం జరిగిన ఓ పోరాట స్ఫూర్తి అని ఆ స్ఫూర్తితో మహిళల హక్కులకై ఉద్యమించాలని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ పిలుపునిచ్చారు. శనివారం వలిగొండ మండల కేంద్రంలోని పాత ఎమ్మార్వో కార్యాలయం ఆవరణలో గల కళాకారుల భవనంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా "మహిళలపై జరుగుతున్న హింస-చట్టాల అమలుపై" జరిగిన సెమినార్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన వారు మాట్లాడుతూ ఆకాశంలో సగం అవనిలో సగం సమాజంలో సగం అన్నట్లు నేడు మహిళలున్నా 78 సంవత్సరాల స్వతంత్ర భారతంలో నేటికి రెండో పౌరులుగానే పరిగణించబడుతున్నారని మహిళల హక్కులకై మరింత ఉద్యమించాల్సిన అవసరం ఉందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కర్నాటి మాత్స్యరాణి, శీలం ఇందిర అధ్యక్షత వహించగా కార్యక్రమంలో మండల నాయకులు కల్కూరి లక్ష్మమ్మ, గర్దాసు నర్మద, మెట్టు లక్ష్మమ్మ, దుబ్బలత, ములుపోజు కవిత, మాదుగుల కృష్ణవేణి, అపర్ణ,సిర్పంగి స్వప్న, గొలనుకొండ వరమ్మ,శామీనా బేగం,ద్యానబోయిన రేణుక,వేముల పద్మ, వరలక్ష్మి,బాసాని పద్మ, నర్సమ్మ, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఖాళీ స్థలాల్లో వ్యర్థాలను వేస్తే జరిమానా



**బాలాపూర్, మార్చి 8 (నిఘా న్యూస్):** బహిరంగ ప్రదేశాలు, పార్కు స్థలాలు, ఖాళీ స్థలాలు, రోడ్ల ప్రక్కన, మురికి కాలువలలో చెత్త, వ్యర్థ పదార్థాలు వేస్తే జరిమానా విధించబడునని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ శానిటేషన్ మేనేజర్ వి.యాదగిరి అన్నారు. శనివారం కార్పొరేషన్ పరిధిలోని 21వ డివిజన్‌లో పారిశుధ్య సిబ్బందితో నాలా శుభ్రం చేయించారు. అనంతరం 30, 32వ డివిజన్లలోని మెయిన్ రోడ్లలో గల్పర్ మిషిన్‌తో మ్యాన్ హెూల్స్ క్లీన్ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ తమ పరిసరాలు శుభ్రపరచుకొని స్వచ్ఛ బడంగ్పేట్ కు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

## 12న... ఫీజుపోరును విజయవంతం చేయండి



**తిరుపతి, మార్చి 8 (నిఘా న్యూస్):** మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈనెల 12వ తేదీన జరిగే వైఎస్ఆర్‌సీపీ ఫీజు పోరును విజయవంతం చేయాలని చంద్రగిరి నియోజక వర్గ వైఎస్ఆర్‌కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం తుమ్మలగుంటలోని చంద్రగిరి నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో ఆయన పార్టీకి అనుబంద సంఘం విద్యార్థి విభాగం నేతలతో సమీక్ష నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యార్థులకు ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు విడుదల చేయకుండా కాలయాపన చేస్తోందన్నారు. దీంతో పిల్లలు, వారి తల్లిదండ్రులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని, అలాగే నిరుద్యోగ బృతి ఇస్తామని ఎగనామం పెట్టడంతో నిరుద్యోగులు ఆగ్రహంతో వున్నారన్నారు. వారందరినీ కలుపుకుని 12న జరిగే ఫీజు పోరును విజయవంతం చేయాల్సిన బాధ్యత విద్యార్థి విభాగం నేతలపై ఉంటుందన్నారు. చంద్రగిరి నియోజకవర్గం నుంచి తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయంకు ఎక్కువ మందిని సమీకరించేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం అధ్యక్షులు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి మాట్లాడుతూ ఫీజు పోరుకు పెద్ద ఎత్తున కూటమి ప్రభుత్వ బాధితులతో కలసి కలెక్టర్ కార్యాలయంకు వచ్చేలా రావాలని, అన్ని మండలాల పార్టీ నేతలు, కార్యకర్తలను కూడా ఇందులో భాగస్వామ్యం చేసుకోవాలన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవం

### కస్తూరిబా గాంధీ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పిసి రాయులు



**తిరుపతి, మార్చి 8 (నిఘా న్యూస్):** స్థానిక తిరుచానూరు రోడ్డులోని శిల్పారామంలో కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ తిరుపతి శిల్పారామం వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పిసి రాయలు అధ్యక్షతన శనివారం ఉదయం ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమానికి శిల్పారామం వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యకులు ఎంఎల్ నాయుడు హాజరయ్యారు. మొదటగా జ్యోతి ప్రజ్వలన చేసి, కస్తూర్బా గాంధీ చిత్రపటానికి పూలదండ వేసి పూజా కార్యక్రమం చేయడం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పిసి రాయులు మహిళలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో వాకర్ సంఘం కోశాధికారి వివి రమణ, ఉపాధ్యకులు విజయ్ కుమార్, స్వర్ణలత, ఉమాపతి, బండి మధుసూదన్ రెడ్డి, ట్రస్ట్ కార్యాలయ సిబ్బంది వాకర్స్ సభ్యులు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## ఉమెన్స్ స్పెషల్ ట్రైన్ ప్రారంభం




**విశాఖపట్నం, మార్చి 8 (నిఘా న్యూస్):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా విశాఖపట్నం శ్రీకాకుళం రోడ్డు వరకు పూర్తిగా మహిళా సిబ్బందితో కూడిన ప్రత్యేక రైలు విశాఖపట్నం స్టేషన్ లో వాల్తేరు డివిజన్లోని ఈస్ట్ కోస్ట్ రైల్వే మహిళా సంక్షేమ సంస్థ అధ్యక్షురాలు జోష్నా బొహ్రా శనివారం జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమానికి డివిజనల్ రైల్వే మేనేజర్ లలిత్ బొహ్రా ఈస్ట్ కోస్ట్ రైల్వే మహిళా సంక్షేమ సంస్థ కార్యనిర్వాహక సభ్యులు హాజరయ్యారు.

## భార్యను చంపిన నిందితుడి అరెస్ట్



**కొలిమిగుండ్ల, మార్చి 8 (నిఘా న్యూస్):** కొలిమిగుండ్ల మండలంలోని బెలుము సింగవరం గ్రామంలో మనోహరమ్మ అనే మహిళను ఆమె భర్త చిన్న వెంకటరామిరెడ్డి రోకలి బండతో దాడి చేయగా ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడ్డ బాధితురాలిని చికిత్స కోసం బనగానపల్లె ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కోలుకోలేక గాయపడ్డ బాధితురాలు మనోహరమ్మ మృతి చెందింది. మృతురాలి తండ్రి తిమ్మారెడ్డి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. హత్య జరిగి 24 గంటలు గడవకముందే కొలిమిగుండ్ల సీఐ రమేష్ బాబు ఆధ్వర్యంలో పోలీసులు ముద్దాయి చిన్న వెంకట రామిరెడ్డిని అరెస్టు చేశారు. అనంతరం ముద్దాయి చిన్న వెంకటరామిరెడ్డిని రిమాండ్ కు తరలించినట్లు సీఐ రమేష్ బాబు తెలిపారు.

## బైక్ చోరి, కేసు నమోదు

### అనుమానితుడి ఫోటో విడుదల చేసిన పోలీసులు



**రామడుగు, మార్చి 8 (నిఘా న్యూస్):** రామడుగు మండలం గుండి గ్రామానికి చెందిన మడ్డి వెంకటస్వామి ఈనెల 5న గుండి గ్రామంలోని భారత్ పెట్రోల్ బంక్ ఎదురుగా తన జుపిటర్ బైక్ టీఎస్ 02 ఎఫ్ డీ 7260 నిలుపగా, గుర్తు తెలియని వ్యక్తి దొంగిలించినట్లు శనివారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న క్రమంలో సిసి ఫుటేజ్ ఆధారంగా ఇవ్వబడ్డ ఫోటోలోని వ్యక్తిపై అనుమానం ఉన్నట్లు పోలీసులు తెలిపారు. కావున పై వాహనంతో పాటు ఫోటోలోని వ్యక్తి కనిపించినచో రామడుగు పోలీస్ వారికి తెలుపాలని పోలీసులు కోరారు.

## సవాళ్లను ఎదురిస్తేనే మహిళల పురోగతి సాధ్యం

### ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. నాజియా నౌషీన్ సిద్ధిఖా



**నాంపల్లి, మార్చి 8 (నిఘా న్యూస్):** మహిళను సవాళ్లను ఎదుర్కొనేందుకు సిద్ధమైతే నే మనం అనుకున్న లక్ష్యాలను సాధించడం సులభతరం అవుతుందని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నాజియా నౌషీన్ సిద్ధిఖా వెల్లడించారు. నగరంలోని నాంపల్లి ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నాజియా నౌషీన్ సిద్ధిఖా. మహిళ దినోత్సవం పురస్కరించుకొని మాట్లాడుతూ ఆసుపత్రి మహిళా డాక్టర్లకు, మహిళ వైద్య సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు అన్ని విధాల అభివృద్ధి చెందితేనే వారి కుటుంబంతో పాటు, సమాజ నిర్మాణం సైతం అభివృద్ధి చెందుతుందనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించుకోవాలని వారు కోరారు. జీవన పయనంలో సమస్యలు రావడం సర్వ సాధారణమని పేర్కొన్నారు. సమస్యలను ధైర్య సాహసాలతో ఎదుర్కొంటేనే జీవన లక్ష్యాన్ని చేరుకుంటామని స్పష్టంగా వివరించారు. కావున మహిళలు ధైర్య సాహసాలతో ఉంటూ అనుకున్న జీవిత లక్ష్యాలను సాధించుకుంటారని ఆకాంక్షించారు. సమాజ నిర్మాణంలో మహిళలు సైతం కీలకపాత్ర వహిస్తారు కావున మహిళలను గౌరవించడం ప్రతి ఒక్కరి సంప్రదాయమని తెలిపారు.

## పనికొచ్చే వస్తువులు కొంటే..

# కేసుల నమోదు తప్పదు

### పాత ఇనుప సామాన్ల వ్యాపారస్తులకు పోలీసుల కౌన్సిలింగ్




**సిద్దిపేట, మార్చి 8(నిఘా న్యూస్):** పాత సామాన్ల వ్యాపారస్తులు పనికి వచ్చే వస్తువులను, దొంగ సొత్తును కొంటే కేసులు నమోదు చేస్తామని పోలీసులు హెచ్చరించారు. ఈ సందర్భంగా సిసిఎస్ ఏసిపి యాదగిరి మాట్లాడుతూ ఎవరైనా దొంగ సొత్తును తీసుకొని వస్తే కొనవద్దని సూచించారు. ముఖ్యంగా ఈ మధ్యకాలంలో ట్రాన్స్ఫారం పగలగొట్టి కాపర్ వైర్ తీసుకొని వెళ్లి దొంగలు దొంగతనంగా అమ్ముతున్నారని సమాచారం ఉన్నదని అలాంటి దొంగ సొత్తును కొనవద్దని సూచించారు. సెంట్రింగ్ డబ్బాలు కూడా జిల్లాలో అక్కడక్కడ దొంగతనాలు జరుగుతున్నాయని వాటిని కూడా కొనవద్దని తెలిపారు.

ఇవే కాకుండా మరే ఇతర దొంగ వస్తువులను ఎవరు తెచ్చిన కొనుగోలు చేయవద్దని ఎవరైనా వచ్చి కాపర్ వైర్ సెంట్రింగ్ డబ్బాలు మరే ఇతర వస్తువులు కొనమని బలవంతం చేస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని లేదంటే డయల్ 100కు కాల్ చేసి తెలుపాలని సూచించారు. సమాచారమిచ్చిన షాపు యజమానుల పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఇతరులకు పనికివచ్చే ఏ వస్తువును కూడా కొనవద్దని సూచించారు. అమ్మడానికి వచ్చిన వారి వివరాలు తెలుసుకొనే బాధ్యత షాపు యజమానులపై ఉందని తెలిపారు. షాపు యజమానులు డబ్బులకు ఆశపడి సెంట్రింగ్ డబ్బాలు, కాపర్ వైర్ అల్యూమినియం వైర్, ఇతర పనికి వచ్చే వస్తువులను కొనుగోలు చేసినచో షాపు యజమానులపై కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. పోలీసుల సలహాలు సూచనలు పాటించి వ్యాపారం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ అంజయ్య, సిసిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఎస్పి కాలువల పడ్డ కారు

### ప్రమాదంలో తండ్రీ, కుమారుడు, కుమార్తె మృతి

### బతికి బయటపడ్డ భార్య




**వరంగల్ఆ, మార్చి 8(నిఘా న్యూస్):** జిల్లాలో శనివారం ఘోర ప్రమాదం జరిగింది. స్వగ్రామానికి బయలుదేరిన ఓ కుటుంబాన్ని మార్గ మధ్యలోనే మృత్యువు కాటేసింది. ఈ ఘటనలో తండ్రి, కుమార్తె, కుమారుడు మృతి చెందగా, భార్య ప్రాణాలతో బయటపడిరది. వివరాల్లో వెళితే.. వరంగల్ జిల్లా నెల్లికుదురు మండలం మేచరాజుపల్లికి చెందిన ప్రవీణ్ కుటుంబంతో సహా హనుమకొండలో ఉంటున్నారు. శనివారం స్వగ్రామానికి వెళ్లేందుకు భార్య, పిల్లలతో కలిసి కారులో బయలుదేరారు. సంగెం మండలం తీగరాజుపల్లి వద్దకు రాగానే ప్రవీణ్కు ఛాతీలో నొప్పి వచ్చింది. దీంతో వరంగల్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకుందామని వెనుదిరిగారు. యూటర్న్ తీసుకుంటున్న క్రమంలో కారు అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న ఎస్ఆర్ఎస్పీ కాల్వలో పడిరది. కాల్వలో కొట్టుకుపోతున్న కృష్ణవేణిని స్థానికులు గమనించి రక్షించారు. సాయివర్ధన్ (2) అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రవీణ్ (34), కుమార్తె ఛైత్రసాయి(4) గల్లంతయ్యారు. స్థానికులు ఇచ్చిన సమాచారంతో ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు కాలువలో నీటి ప్రవాహన్నా తగ్గించి గాలింపు చేపట్టారు. అగ్నిమాపక సిబ్బంది, స్థానికుల సాయంతో కారుతో పాటు గల్లంత్కెన ఇద్దరి మృతదేహాలను వెలికి తీశారు. ఘటనా స్థలిలో కుమారుడు సాయివర్ధన్ మృతదేహాన్ని హత్తుకుని కృష్ణవేణి రోధిస్తున్న తీరు స్థానికులను కంటతడి పెట్టించింది. సంతోషంగా స్వగ్రామానికి వెళ్తోన్న కుటుంబాన్ని రోడ్డు ప్రమాదం చిన్నాభిన్నం చేయడంతో ప్రవీణ్ స్వగ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. మృతదేహాలను పోస్టు మార్టం నిమిత్తం వరంగల్ ఆసుపత్రికి తరలించారు.

## రోగులకు చేసే సేవలు దైవ కార్యంతో సమానం

### ఎంజీఎం ఆస్పత్రిలో మహిళా దినోత్సవం

### హాజరైన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**వరంగల్, మార్చి 8 (నిఘా న్యూస్):** మహాత్మాగాంధీ మెమోరియల్ దవాఖానలో శనివారం ఐఎన్ టియుసి బ్రాంచ్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకల్లో ముఖ్య అతిథులుగా పాల్గొన్న వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఎంజీఎం లోని సమావేశ మందిరంలో జరిగిన ఈ వేడుకలో ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ రాష్ట్రంలోనే ఉత్తర తెలంగాణ ప్రాంతానికి ఆరోగ్య చికిత్సలో కీలక భూమిక పోషిస్తున్న ఎంజీఎం ఆసుపత్రిలో నిత్యం వస్తున్న రోగులకు వైద్య సేవలు అందిస్తున్న మహిళా డాక్టర్లకు నర్సులకు ఆయాలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రోగుల రక్షణలో మీరు అందిస్తున్న సేవ భగవంతుడికి చేస్తున్నారని కొనియాడారు. ఎమ్మెల్యే గెలిచిన తొలి నాళ్లలోనే వరంగల్ నగరంలో ప్రధానంగా మూడు ప్రధాన సమస్యలను మెరుగుపరచాలని నిర్ణయించు కున్నామని అందులో గ్రేటర్ వరంగల్ నగరపాలక సంస్థ కాకతీయ విశ్వవిద్యాలయం, ఎంజీఎం ఆసుపత్రి అని పేర్కొన్నారు ఇక్కడ పనిచేస్తున్న ఉద్యోగుల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని అన్నారు. ప్రస్తుతానికి ఉద్యోగుల కొరత ఉందని నా దృష్టికి వచ్చిందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి ఎంజీఎం అభివృద్ధికి నిధులు విడుదల విధుల నిర్వహణకు కృషి చేస్తానని తెలిపారు. సాయం కోరి వచ్చిన ప్రతి రోగిని తల్లి తండ్రి సోదరుడు అనే భావంతో పనిచేయాలని కోరారు. ఈ సందర్భంగా మహిళా ఉద్యోగులతో కలిసి ఎమ్మెల్యే నాయిని కేక్ కట్ చేసి వారికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ డైరెక్టర్ ఆఫ్ హెల్త్ సాంబశివరావు, ఐ ఎన్ టి యు సి జిల్లా చైర్మన్ బత్తిని సుదర్శన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభించిన సుధారెడ్డి



**చంద్రగిరి, మార్చి8 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం చంద్రగిరి మండలం పనపాకం పంచాయతీలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా శనివారం చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి,టిడిపి మహిళా నేత పులివర్తి సుధా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.పులివర్తి సుధా రెడ్డికి ఘన స్వాగతం పలికారు. ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా పనపాకం పంచాయతీలో ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు శిక్షణా కేంద్రం టిడిపి మహిళ నేత పులివర్తి సుధారెడ్డి ప్రారంభోత్సవం చేశారు.అనంతరం చంద్రగిరి మండలం లోని 1,283 స్వయం సహాయ సంఘాలకు ఆటల పోటీలను నిర్వహించినారు. గెలుపొందిన వారికి పులివర్తి సుధా రెడ్డి బహుమతులు ప్రధానం చేశారు.

## వర్గీకరణ తరువాతే నియామకాలు చేపట్టాలి

### మాటిచ్చి తప్పుతున్న సీఎం రేవంత్ రెడ్డి

### నేటి నుండి జిల్లా, మండల కేంద్రాల్లో నిరసనలు : మంద కృష్ణ మాదిగ



**కీసర, మార్చి 8 (నిఘా న్యూస్):** ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత రాకముందే గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3, హెచ్‌డబ్ల్యూఓ, ఎక్సటెన్షన్ ఆఫీసర్స్ మొదలగు ఉద్యోగ ఫలితాలు విడుదల చేయడం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న తీవ్ర అన్యాయమైన చర్య అన్న మంద కృష్ణ మాదిగ. ఉద్యోగాలలో మాదిగలు, ఉప కులాలకు ఎస్సీ వర్గీకరణ కోరుతున్న అన్ని కులాలకు తీవ్ర నష్టం జరుగుతుందని ఆయన అన్నారు. ఎస్సీ వర్గీకరణ జరిగేంతవరకు ఉద్యోగ నియామకాలు చేపట్టమని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ చేయకుండానే ఉద్యోగ నియామకాలకు సిద్ధపడడం చేపట్టడం దారుణం అని అన్నారు. ఉద్యోగ నియామకాల ఫలితాలు వెంటనే నిలిపివేయాలి, ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించిన తరువాతనే అన్ని రకాల ఉద్యోగ ఫలితాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నేటి నుండి యంఆర్‌పిఎస్, యంఎస్‌పి, అన్ని అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో అన్ని జిల్లా, మండల కేంద్రాల్లో పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శనలు చేపట్టాలని కోరారు.

## 150కోట్ల మహిళల ప్రయాణానికి

# ఐదు వేల కోట్లు చెల్లించాం

- ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు మంత్రి సన్మానం
- ఎంజీబీఎస్ లో బస్సులో ప్రయాణించిన మంత్రి పొన్నం



**హైదరాబాద్, మార్చ్ 8 (నిఘా న్యూస్):** అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన ఆర్టీసీ ఉద్యోగులను సత్కరించిన మంత్రి పొన్నం ప్రభాకర్ హైదారాబాద్ జిల్లా కలెక్టర్ అనుదిప్ దురశెట్టి అనంతరం ప్రయాణికులతో ముచ్చటించారు. ప్రయాణికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎంజీబీఎస్ బస్ స్టేషన్లో మహిళా ప్రయాణికులకు గులాభి పూలు స్వీట్లు ఇచ్చి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పొన్నం ప్రభాకర్. తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకూ 150 కోట్ల మంది మహిళలు ఆర్టీసీలో ఉచితంగా ప్రయాణం చేశారని తెలిపారు. మహిళా ప్రయాణికుల చేసిన ఉచిత ప్రయాణం విలువ 5 వేల కోట్ల విలువైన ప్రయాణాన్ని ప్రభుత్వం చెల్లించిందన్నారు. మహిళా సమైక్య సంఘాల ద్వారా ఆర్టీసీ లోకి 600 అద్దె బస్సులు వస్తున్నాయని మహిళలు ఆర్థికంగా వృద్ధి సాధించాలని తెలిపారు. మహిళా సాధికారత దిశగా తమ ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకస్మికంగా ఎంజీబీఎస్ బస్ స్టేషన్ లో పర్యటించడంలో ప్రయాణికుల హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఎంజీబీఎస్ బస్ స్టేషన్ నుండి ఫలక్ నుమా వరకు మహిళా ప్రయాణికులు,ఆర్టీసీ మహిళా ఉద్యోగులతో కలిసి బస్సులో ప్రయాణం చేశారు. ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆర్టీసీ ఉద్యోగులకు 2.5శాతం డిఏ ప్రకటించామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. మంత్రి వెంట కలెక్టర్ అనుదీప్ దురశెట్టి, ఫిషర్మెన్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్, ఈడి రాజశేఖర్,ఆర్ఎం శ్రీలత, ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

## మహిళల లబ్ధికోసం 100కోట్ల చెక్కుల పంపిణీ

- అన్ని రంగాల్లో మహిళలకు పెద్ద పీఠ
- నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి




**నంద్యాల, మార్చ్8 (నిఘా న్యూస్):** మహిళలేనిదే జననం గమనం సృష్టే లేదని, అలాంటి గొప్ప మానవత్వం ఉన్న స్త్రీ మూర్తిని స్మరించుకుంటూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు జరుపుకోవాలని, కుటుంబం కోసం ప్రేమను పంచుతూ కష్టాలను అధిగమిస్తూ కుటుంబంతో పాటు అన్ని రంగాలలో ముందడుగు వేసేది మహిళేనని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. శనివారం నంద్యాల పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్లో జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆధ్వర్యంలో ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు అత్యున్నత స్థానం కల్పించి వారికి చేయూతనిచ్చేందుకు అనేక కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా నంద్యాల జిల్లాలో సుమారు 18 వేల మంది మహిళలకు లబ్ధి చేకూరేందుకు సుమారు రూ.100 కోట్ల నిధులు చెక్కుల రూపంలో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్, యూనియన్ బ్యాంకు రీజనల్ మేనేజర్ నరసింహారావు అందించడం ఎంపీగా తనకు గర్వకారణంగా ఉందన్నారు. ఎక్కడైతే మహిళలు గౌరవింపబడతారో ఆయా ప్రదేశాలలో దేవతలు ఉంటారన్న విషయాన్ని ఎంపీ వివరించారు. అంతకుముందు ఆవరణలో ఏర్పాటుచేసిన ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు, మహిళా సంఘాల చేతివృత్తుల వస్తువుల ప్రదర్శనశాలలను కలెక్టర్ ఎంపీ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మహిళలు, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక, సాంప్రదాయ నృత్యాలు ప్రేక్షకులను అలరించాయి. ఈ వేడుకల్లో నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, యూనియన్ బ్యాంక్ రీజనల్ మేనేజర్ నరసింహారావు, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com